
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 03, జనవరి 2024 16 పేజీలు

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



# హుజూర్‌నగర్‌లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు ఎప్పుడో..




హుజూర్‌నగర్‌లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు ఎప్పుడో..

పెరిగిన జనాభాతో ట్రాఫిక్ సమస్యలు

ట్రాఫిక్ నియంత్రణ పట్టని పోలీస్‌శాఖ

**హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త** రెవిన్యూ డివిజన్‌కేంద్రమైన హుజూర్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ లేక పట్టణ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 30వేలకుపైగా జనాభా కలిగి ఎప్పుడూ రద్దీగా ఉండే హుజూర్‌నగర్ ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు నిత్యం ప్రజలను, వాహనదారులను ఇబ్బంది పెడుతున్నాయి. నియో జకవర్గంలో 10 సిమెంట్ పరిశ్రమలు, 25పైగా రైస్ మిల్లులు ఉండటంవలన ఆ వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే హుజూర్‌నగర్ పట్టణ రహదారిలో ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో అనేక రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి. ముఖ్యంగా పట్టణంలో ప్రధాన రహదారితోపాటు లింగగిరిరోడ్డులో ఇరువైపులా రోడ్డు ఆక్రమణల వల్ల వచ్చిపోయే పెద్ద పెద్ద సిమెంట్ లారీలు, బస్సులకు, ట్రాక్టర్లకు ఈ రోడ్డులో నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్య వెంటాడుతుంది.

గతంలో పోలీస్‌శాఖ హుజూర్‌నగర్ పట్టణంలో ఇందిరా చౌక్, లింగగిరి చౌరస్తాల వద్ద ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్దీకరణ చేసేవారు. కానీ కొంతకాలంగా పట్టణంలో ఎక్కడా ట్రాఫిక్ సిబ్బంది లేక పోవడంతో ట్రాఫిక్ సమస్య మళ్లీ పెరిగింది. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన రహదారి, పాత బస్టాండ్, ఇందిరాచౌక్ సెంటర్‌లలో తోపుడుబండ్లు, ఆటోలు,వీధివ్యాపారాల వల్ల అలాగే ఇతర వాహనాలు ఇష్టం వచ్చినట్లుగా నిలిపి ఉంచడంతోపాటు ఫుట్‌పాత్‌లపైనే కొంతమంది దర్జాగా వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ సమస్య పెరగడానికి కారణమవుతున్నారు.

## ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



**చౌటుప్పల్, ప్రభాతవార్త :** జుప్రజా పాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే ప్రజలకు సూచించారు. ప్రజా సాలన సభల్లో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అక్రమ సంబంధమే ఆమె ఉసురు తీసింది



పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆపై మోసం హతమార్చాడు

అక్రమ సంబంధమే ఆమె ఉసురు తీసింది

వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకటగిరి

## వరి, పత్తిపంటలతోపాటు కూరగాయలసాగుపై దృష్టిసారించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** వరి, పత్తి పంటలతో పాటు కూరగాయలు, పండ్ల తోటలపై రైతులు దృష్టి సారించాలని, సంప్రదాయ పంటల సాగుతోపాటు దీర్ఘకాలంలో రైతు కు స్థిరత్వం, లాభ దాయకత చేకూర్చి, వారి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో విలువ జోడించె విధంగా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఇంఛార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు.

## హుజూర్‌నగర్‌లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు ఎప్పుడో..



హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా డివైడర్లు ఏర్పాటు చేసినా ఒక వైపు మాత్రం రహదారి పూర్తిగా ధ్వంసమై వచ్చీపోయే వాహనాలు ఒకవైపు దారిలోనే వెళుతుండటంతో ట్రాఫిక్ సమస్య ఇంకా పెరిగి నిత్యం ఇక్కడ యాక్సిడెంట్లు అవుతున్న సంఘటనలు కోకొల్లలు. హుజూర్‌నగర్ పట్టణంలో జనాభా విపరీతంగా పెరగడం, ప్రధాన రహదారిపై వ్యాపార కూడలి ఉండటం, కరోనా వ్యాధి విజృంభించిన సమయంలో అనేక మంది సొంతంగా బైక్‌లు, కార్లు కొని రవాణ పెరిగి ట్రాఫిక్ సమస్య ఇంకా అధిక మవుతుంది. హుజూర్‌నగర్ ప్రాంతంలో పండే వరి, పత్తి, మిర్చి పంటలు, మార్కెట్‌కు తరలించే వాహనాలు, అలాగే రైస్ మిల్లుల, సిమెంట్ ఫ్యాక్టరీల వందలాది లారీలు, ట్రాక్టర్లు వచ్చీపోతుంటాయి.

అలాగే అనేక ప్రైవేట్ పాఠశాలల స్కూల్ విద్యార్థుల బస్సులు, డివిజన్‌లో ఉన్న మట్టపల్లి, మేళ్లచెరువు, ఎర్రవరంలో ఉన్న ప్రముఖ దేవాలయాలకు సందర్శకుల తాకిడి పెరుగుతూ పట్టణంలో నిత్యం ట్రాఫిక్ రద్దీగా ఉంటుంది.

**ట్రాఫిక్ నియంత్రణ పట్టని పోలీస్‌శాఖ ..**

హుజూర్‌నగర్‌లో ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పోలీస్‌శాఖ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. గతంలో హుజూర్‌నగర్‌లోని లింగగిరిరోడ్డు, పాత బస్టాండ్, ఇందిరాచౌక్ సెంటర్‌లలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చేసేవారు. హుజూర్‌నగర్ రెవిన్యూ డివిజన్‌గా మారిన తర్వాత అధికారులు, ప్రజల తాకిడి కార్యాలయాలతోపాటు పట్టణ ట్రాఫిక్ పెరగడానికి కారణంగా చెప్పవచ్చు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన ఇక్కడ డిఎస్‌పి కార్యాలయం ఏర్పాటు చేయకపోవడంతో ఉన్నత పోలీస్ అధికారి లేకపోవడం, సిబ్బంది సమస్య కూడా ఈ ట్రాఫిక్ సమస్యను పెంచుతుంది. అలాగే హుజూర్‌నగర్‌కు ఎన్నో సంవత్సరాల నుంచి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఇక్కడ ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నా స్పందన మాత్రం కరువై పట్టణంలో పెరిగిన వాహనాల రద్దీ ఎక్కువై ఇక్కడ ఎలాంటి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్య బాగా పెరిగింది. ఇప్పటికైనా ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు స్పందించి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు ట్రాఫిక్ నియంత్రణ కట్టడికి చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ సంబంధమే ఆమె ఉసురు తీసింది



**త్రిపురారం. 2జనవరి, ప్రభాతవార్త:**

అక్రమ సంబంధమే ఆమె ఉసురు తీసింది. వివాహిత అయిన తాను భర్తను కాదని పరాయి వ్యక్తితో చేసిన స్నేహం కాస్తా అక్రమ సంబంధంగా మారి రెండు కటుంబాల్లో విషాధాన్ని మిగిల్చింది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఘటన వివరాలను మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి వెల్లడించారు. మండలంలోని బాబుసాయిపేట గ్రామానికి చెందిన కొండకింది సైదులు కుమార్తె స్వాతికి నిడమనూరు మండలం ఇండ్ల కోటయ్య గూడెం గ్రామానికి చెందిన ఉదయగిరి నారాయణతో ఏడు సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. భర్తతోపాటు పనికి వెళ్లిన క్రమంలో ఆదే గ్రామానికి చెందిన దోరపల్లి శ్రీరాములుతో పరిచయమై ఆది కాస్త ప్రమేగా మారి అక్రమ సంబంధానికి దారి తీసింది. విషయం తెలిసిన మృతురాలి భర్త నారాయణ భార్యతో తరచూ గొడవలు పడుతూ ఉండేవాడు. దీంతో ఆమె మూడేళ్ల క్రితం తమ తల్లిగారింటికి వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. నేరస్తుడు శ్రీరాములు తరచూ బాబుసాయిపేట గ్రామానికి వస్తూ పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి కాలయాపన చేస్తూ ఆమెతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో నేరస్తుడు గత ఏడాది క్రితం మరో మహిళను వివాహం చేసుకున్నాడు. వివాహం అయినప్పటికీ మృతురాలితో అక్రమ సంబంధం కొనసాగిస్తూనే తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ ఉండేవాడు. విషయం నేరస్తుడి భార్యకు, ఆమె తల్లిదండ్రులకు తెలియడంతో వారు పెద్ద మనుషుల్లో పంచాయతీ పెట్టాలని నిర్ణయించారు. పంచాయతీ పెడితే గుట్టు రట్టవుతుందని భావించి నిందితుడు శ్రీరాములు ఆమెను అడ్డు తొలగించుకునేందుకు గత నెల 28న మృతురాలి ఇంటికి వచ్చి మేకల కొట్టంలో ఆమెతో మాట్లాడుతూ ఆమెను చంపాలనే తన పథకాన్ని అమలు చేసే క్రమంలో మృతురాలి ఇంటివెనుకగల ఖాళీ స్థలం వద్దకు తీసుకెళ్లి కుడి మోచేతితో గట్టిగా అదిమిపెట్టి ఎడమ చేతితో ముక్కును మూసి ఊపిరాడకుండా చేసి ఆమెను చంపాడు. మృతి చెందిన స్వాతిని మేకల కొట్టంలో మంచంపై పడుకోబెట్టి మృతురాలి సెల్‌ఫోన్‌తో పరారయ్యాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టడా నిందితుడు మండలంలోని దుగ్గేపల్లి శివారులో గల తన మామ పని చేసే తోటలో ఆశ్రయం పొందాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు విచారణలో భాగంగా నిందితుడిని విచారించగా, నేరాన్ని అంగీకరించినట్లు డిఎస్పీ వెంకటగిరి తెలిపారు. హాలియా సిఐ బి.గాంధీనాయక్ ఆధ్వర్యంలో కేసును సులువుగా చేధించినందుకుగాను ఎస్ఐ క్రైకూరి వీరశేఖర్, సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ రామయ్య, హెడ్‌కానిస్టేబుల్ ఈపూరి వీరయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మండల స్పెషల్ ఆఫీసర్ పార్ధసింహారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ సఫియుద్దీన్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ యాదగిరి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దొడ్డిస్వామి మాటాల్డఉతూ .. ప్రభుత్వ విద్యారంగ సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్, ఉపాధ్యక్షుడు వెలిమినేటి సోమయ్య, మండల నాయకులు రాధారపు రాజు, ముత్యం అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్ధిక సహాయం

**వలిగొండ, ప్రభాతవార్త :**

మండలంలోని గోపరాజుపల్లికి గ్రామానికి ఎందిన సంగివెట్టి నర్సయ్య అకాల మరణం చెందడంతో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పసల విజయానంద్ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్ధిక సహాయం అందించి పార్ధివ దేహంపై పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్కి సత్యనారాయణ, సోమ్ల సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్, సంగిశెట్టి రాములు, రమాదేవి, కిరణ్, నరేందర్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

గ్రామీణ ప్రాంతాలలో పథకాల అమలలో భాగంగా నిర్దిష్టమైన లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవార కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనపై దృష్టి సారించి, యూనిట్లను నేల కొల్పేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్స్, సిసి రోడ్స్, బిటి రోడ్స్, రైతు వేదికలు, స్మశాన వాటికలు, హెల్త్ సబ్ సెంటర్లు, మనఊరు మన బడి, ఎంపీ ల్యాండ్ నిధులతో జరిగే వివిధ అభివృద్ధి పనుల వివరాలను ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో లేబర్ మొబిలైజేషన్, లేబర్ బడ్జెట్, పెన్షన్లు, ట్రైనింగ్, హెల్త్, పిడబ్ల్యుడి సెంటర్లు, ఆర్థిక సహాయనీ యునిట్ల పంపిణీ, బ్యాంకు లింకేజీ, సెర్ప్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, డి.అర్.డి. ఓ కాలిందిని, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎఇ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అభయహస్తం పాల్గొన్న బీర్ల అయిలయ్య



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం తమ ప్రభుత్వం అని గత ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరలేదని కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అధికారులు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేక పోయిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన 24 గంటల లోపే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందని, 100 రోజులలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో కృష్ణారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, స్పెషల్ ఆఫీసర్ రాజారాం, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, తహసిల్దార్ పార్థ సింహారెడ్డి, ఎంపీడీవో నిరంజన్, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్యభాస్కర్, ఎంపీవో పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## హత్యా యత్నం కేసులో ముగ్గురికి జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, జనవరి 2 – ప్రభాతవార్త:**

హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి మంగళవారం తీర్పు చెప్పారు. 2018 అక్టోబర్ 17న మణుగూరు పైలెట్ కాలనీకి చెందిన రాధారపు వెంకటనారాయణ తన అల్లుడు నాగేశ్వరరావు, తన వియ్యపురాలు తులసమ్మలపై హత్యాయత్నం చేయడానికి ప్రయత్నించిన మణుగూరుకు చెందిన పెండ్యాల కోటేశ్వరరావు, ధనలక్ష్మి, పెండ్యాల రమేష్‌కుమార్, గాజులవరపు వెంకటేశ్వర్లు, శ్రీలతలు ప్రయత్నించారని, ఈ విషయంపైఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసుకోగా సీఐ అశోక్ విచారించారు. పెండ్యాల కోటేశ్వరరావు, ధనలక్ష్మి, రమేష్‌కుమార్‌లపై నేరం రుజువైందని కోర్టు భావించి ఒక్కొక్కరికి ఏడాదిపాటు జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**మర్రిగూడ,2జనవరి,(ప్రభాతవార్త):** మునుగోడు మండలం చొల్లేడు గ్రామ ఉప సర్పంచ్ గోదల శంకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులు మాట్లాడుతూ చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని తమకు దుప్పట్లు పంపిణీ చేసిన గోదల శంకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వనం నిర్మల యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి రఫీక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జంగిలి



నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు బుడిగపాక రవి, వనం భిక్షం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుముల సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ బొడ్డు శంకరయ్య,వంగూరి కుమార,కదిరె లింగస్వామి, వనం రాంబాబు, కేశబోయిన మల్లేష్, వనం వెంకన్న, బొమ్మకంటి లింగస్వామి, నారగోని నాగరాజు, నారగోని సైదులు, వాలే మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**మర్రిగూడ,2జనవరి,(ప్రభాతవార్త):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 కాలమానిని జెడ్పీ హెచ్ఎస్ మర్రిగూడ పాఠశాల ఆవరణలో మంగళవారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సత్వరమే ఆగిపోయిన ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు చేపట్టి , పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వచ్చే విద్యాసంవత్సరం నాటికి నూతన రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను విడుదల చేయాలని, ప్రతి పాఠశాలలో పారిశుద్య కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ



కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి.పరమేశ్వరి,ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రతినిధి డి.సుందరయ్య, ఉపేందర్, టి.మంజుశ్రీ,కె.శ్రీనయ్య, వి.సుధారాణి, శ్రీలత, హేమలత, నాగరాజు, శోభారాణి, నారాయణరెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ప్రజాపరిపాలన కార్యక్రమం

**హాలియా, (ప్రభాతవార్త). జనవరి 2:**



అనుముల మండలంలోని చింతగూడెం, రామడుగు, పేరూరు గ్రామంలో హాలియా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మంగళవారం ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని నాయకులు, అధికారులు ప్రారంభించారు. ఈసందర్భంగాచింతగూడెంలో 278, రామడుగులో 129 ,పేరూరులో 312, హాలియా మున్సిపాలిటీలో 1027 దరఖాస్తులను స్వీకరించినట్లు అధి కారులు తెలిపారు. ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో లక్ష్మి, మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సర్పంచ్ యడవల్లి నాగమణినాగరాజు, కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్‌నాయక్, మజ్జిగపు అశోక్‌రెడ్డి, పాండునాయక్, నెర్సటి వెంకటరెడ్డి, ఆర్.ఐ. శంకర్, జానపాటి రామలింగయ్య, శ్రీరాములు, షేక్ గౌస్, అంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, మజార్, అన్సర్‌పాషా, పాంపాటి శ్రీనివాస్, అయా గ్రామ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చండూరు,2జనవరి,(ప్రభాతవార్త):**



ఇటీవలచెనగాని రవి అనే భవన నిర్మాణ కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబానికి శివాజీ భవన కార్మిక సంఘం తరుపున 10వేల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చెనగాని శేఖర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి చెదురువల్లి మల్లేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఎలవర్తి నగేష్, సహాయ కార్యదర్శి చెదురువెల్లి ప్రభాకర్, కల్లూరి స్వామి,భూతరాజు కృష్ణ,అనంతుల ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నందికొండ కౌన్సిలర్లు

**నాగార్జునసాగర్, జనవరి 02, (ప్రభాతవార్త):**



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ విజయవిహార్‌లో శేఖర్ దంతవైద్యశాల క్యాలెండర్‌ను నందికొండ కౌన్సిలర్లు రమావత్ మంగ్తా నాయక్ రమేష్‌జి, ఏబివిఎస్ పట్టణ అధ్యక్షులు మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిలర్ మంగ్తా నాయక్ మాట్లాడుతూ హాలియా మరియు మిర్యాలగూడ పట్టణంలో శేఖర్ దంతవైద్యశాల అందుబాటులో ఉందనిడాక్టర్ శేఖర్ ప్రతిరోజు అందుబాటులో ఉంటూ ప్రతి పేదవారికి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున దంతసమస్యలు ఉన్న ప్రతి పేద ప్రజలు వినియోగించు కోగలరని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్, పి.హరికృష్ణ, నాయకులు చంద్రయ్య, వీరయ్య, జానకి రెడ్డి, శివ, ముత్తయ్య, తేజ, తదితరులున్నారు.

# మండలి చైర్మన్‌ను కలిసిన నాయకులు

**చిట్యాల, జనవరి 02, ప్రభాతవార్త):** శాసన మండలిచైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని చిట్యాల మండల పట్టణ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా చైర్మన్‌ను శాలువాతో, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పల్లపు బుద్ధుడు, శీలా సత్యనారాయణ, గుండెబోయిన సైదులు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు తేరటిపల్లి హనుమంతు, వాసా విద్యాసాగర్, వేలుపల్లి శంకరయ్య, బూరుగు కృష్ణయ్య, తదితరులున్నారు.



# కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమం


**చిట్యాల, జనవరి 02, (ప్రభాతవార్త):**



మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12వ వార్డులలో ప్రజాపాలన కార్య క్రమం కొనసాగుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి ప్రారంభించారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం.రామదుర్గారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రాగ్యనాయక్, కౌన్సిలర్లు రెము డాల లింగస్వామి, గోధుమగడ్డ పద్మ, సిలివేరు మౌనిక, కోనేటికృష్ణ, బెల్లి సత్తయ్య, నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, ఏనుగు అంజిరెడ్డి, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, సాగర్ల గోవర్ధన్, జిట్టా చంద్రకాంత్, రెముడాల మధు, బొబ్బిలి రాంరెడ్డి, పోషబోయిన నరసింహా, మెడిశెట్టి ఉమాశంకర్, కొనసాని అశోక్, చొల్లేటి శ్రీకాంతన, రెముడాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బేడ బుడగ జంగాల నాయకులు


**చిట్యాల, జనవరి 02, (ప్రభాతవార్త):**



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను బేడ బుడగ జంగాల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సల్లరాజు, పర్వతం బుచ్చయ్య, జీడయ్య, సల్ల లక్ష్మణ్, కళ్లెం మైసయ్య, అంజయ్య, సైదులు, సల్ల రామచంద్రు, వీరయ్య తదితరులు ఉన్నారు.

# క్రీడాకారులకు ఆహ్వానం

**చండూరు రూరల్,2జనవరి,(ప్రభాతవార్త):**



నల్లగొండ జిల్లాలో అత్యంత ప్రజాదరణ పొందిన ఏకైక క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా 4వ సీజన్‌కోసం సిద్ధం అవుతోంది. జనవరి 6వ తేదీనుండి బంగారి గడ్డ గ్రామం చండూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభం కానున్న బిపిఎల్ ఎంతో హట్టహాసంగా నెలరోజులపాటు సాగే టోర్నమెంటులో జిల్లా వ్యాప్తంగా దాదాపు 8వేలమంది క్రీడాకారులు పాల్గొనే ఈ సంస్థ ఆర్గనైజర్లు మాదగోని అరుణ్‌గౌడ్, నాగార్జున గౌడ్, బోయపల్లి రమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ ప్రతి టోర్నమెంటుకు కంచర్ల కృష్ణారెడ్డి మొదటి రెండు బహుమతులను (మొదటి బహుమతి 75వేలు, రెండవ బహుమతి 50వేలు) స్పాన్సర్ చేస్తూ గ్రౌండ్ దాతలు పాల్వాయి ఫ్యామిలి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని , వారికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ సీజన్‌లో మూడు,నాలుగవ బహు మతులను ఇవ్వనున్నట్లు బిపిఎల్ సంస్థ ప్రకటించింది.

# ఘనంగా హనుమద్గాయత్రి యజ్ఞమహోత్సవం

నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త


మండలంలోని నెమ్మాని గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామ శర్మ, సహాయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహ చార్యులు మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో ఆంజనేయ మాలాధరుల సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి గంట్ల యాదగిరి రెడ్డి మరియు ఆంజనేయ అయ్యప్ప మాలాధరులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని కొలుచుకున్నారు. యజ్ఞ మహోత్సవంలో భాగంగా శ్రీ గణపతి పూజ, పుణ్య హవాచనం, నవగ్రహ పూజా,శ్రీ ఆంజనేయ స్వామి సింధూర, పంచామృతాభిషేకము, అష్టోత్తర శతనామావళి పూజ, శ్రీ హనుమద్గాయత్రి యజ్ఞములను వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో అర్చక బృందం గుండెపూడి కార్తీక్ శర్మ, ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి,



అలుగుబెల్లి వివేక్ రెడ్డి, శంకర్ రెడ్డి, అయ్యప్ప గురుస్వామి మారయ్య, చిరంజీవి, కంచర్ల సత్యనారాయణ చారి, భక్త భజన బృందం, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభయహస్తం కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.మంగళవారం గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నార్కట్‌పల్లి తహశిల్దార్ పద్మ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థుల నుండి వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి వారికి తగిన లబ్ధి చేకూరేలా చూస్తామని వారు అన్నారు.కార్యక్రమంలో ప్రజాపాలన అధికారులు సిఐ, ఏఈ (పిఆర్), ఆర్ఐ తరుణ్, సర్పంచ్ , మండల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉశయ్య,నాయకులు దామర ఉదయ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బేటీ బచావో బేటీ పడావో పై బాలికలకు అవగాహన

నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త



అమ్మాయిల చదువు పట్ల , బాల్యవివాహాల నిలుపుదల పైన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామపంచాయితీల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు.బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాలికలకు ఈ విషయాలపై అవగాహన కల్పించి ఎక్కడ ఆకూడా బాల్య వివాహాలను ప్రోత్స హించకూడదని సంబంధించిన సమాచారాన్ని తమ పెద్దలకు, అధికారులకు అందించాలని స్థానిక సర్పంచ్ యానాల మాధవి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌లు అన్నారు. కార్యక్రమంలో కృష్ణ రెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ సరిత, అంజమ్మ, ఎమ్ఎస్‌కె కోఆర్డినేటర్ రూప్సీ, సునీత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య .మంగళవారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు


నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో కూడా అభివృద్ధి చెంద ే విధంగా నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని కోరుతూ నార్కట్ పల్లి మాజీ జడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి మంగళవారం ముఖ్య మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు మరమ్మత్తులు కల్పించాలని వినతి

నడిగూడెం జనవరి2 ప్రభాతవార్త



స్థానిక గ్రామపంచాయతీ వద్ద ప్రధాన రహదారిపై గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారటంతో రోడ్డు మర మ్మత్తులు జరిపించాలని సిపిఎం నాయకులు మంగళవారం ప్రజాపాలనకు వచ్చిన అధికారులకు వినతిపత్రం అందచేశారు. గుంతలు ఏర్పడటంతో ప్రయాణం ఇబ్బందిగా మారిందన్నారు. అదేవిధంగా నడిగూడెం ప్రధాన రహదారి ఇరుకుగా ఉండి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నందున బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లెల వెంకన్న, లతీఫ్‌బాబు, అనంతుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో 2575 దరఖాస్తులు

నడిగూడెం జనవరి 2 ప్రభాతవార్త




మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం,నడిగూడెం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాల న గ్రామసభలలో 2575 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు.ఈసందర్భంగా పలు సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులలో తప్పులు జరగకుండ అవసర మైన జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపిడిఓ సయ్యద్ ఇమామ్, జడ్‌పిటి సి బాణాల కవితనాగరాజు, సర్పంచులు గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, హనుమయ్య, స్వరూపవెంకన్న, అధికారులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నడిగూడెం,జనవరి 2 ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం సిరిపురం ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షులు మోతీలాల్ మాట్లా డుతు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరానికి యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శౌరి, రమేష్, ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, ఉమావతి, ప్రకాశ్‌రెడ్డి, అక్షపతి, మీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

నడిగూడెం జనవరి 2 ప్రభాతవార్త



మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో పలు వీధుల్లో 11కెవి విద్యుత్‌లైన్లు ప్రమాదకరంగా తయారయ్యాయి. నివాస గృహాలపై ఏర్పాటు చేయడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గాలి దుమారాలు వచ్చినప్పుడు తీగలు ఒకదానికొకటి రాసుకుని మంటలు వ్యాపిస్తున్నాయి. గతంలో విద్యుత్ తీగలు తెగిపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికి స్పందించడంలేదని గ్రామస్తులు ఆరోపి స్తున్నారు. ఇప్పటికైన తీగలను మార్చి పంటపొలాల మీదుగా ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జగదీశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త



ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి.కొత్త సంవత్సరంలో బిఆర్ ఎస్‌కు మరిన్ని మంచి అవకాశాలు లభించడంతో పాటు రానున్న లోక్ సభ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు అత్యధిక సీట్లు రావాలని కోరు కుంటున్నట్లు ఆయన అన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జక్కలి ఐలయ్య

మర్రిగూడ,2జనవరి,(ప్రభాతవార్త):



తెలంగాణ నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మును గోడు నియోజకవర్గ ఇన్చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివాజి భవన కార్మిక సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

చండూరు,2జనవరి,(ప్రభాతవార్త):

శివాజి భవన కార్మిక సంఘం చండూరు నూతన కార్యవర్గాన్ని మంగళ వారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెనగాని శేఖర్‌గౌడ్,ప్రధాన కార్య దర్శిగా చెదురువల్లి మల్లేష్‌గౌడ్, గౌరవాధ్యక్షులు చెనగాని లింగయ్య, ఉపాధ్యక్షులు ఎలవర్తి నగేష్,సహాయ కార్యదర్శి కల్లూరి స్వామి, చెదిరివెల్లి ప్రభాకర్, కోశాధికారిగా మేడిపల్లి రంజిత్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల, జనవరి 02, (ప్రభాతవార్త):

నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి కొలను సునీత వెంకటేష్ గౌడ్, ఎంపిడివో లాజరస్‌లు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిధిగా హాజరుకానున్నట్లు వారు తెలిపారు. మండల అధికారులు, ఎంపిటిసిలు,సర్పంచులు హాజరు కావాలని కోరారు.

## ప్రతి ఒక్కరు సంతోషి మాత అనుగ్రహం పొందాలి

-ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి (ప్రభాతవార్త):



ప్రతి ఒక్కరు సంతోషి మాత అనుగ్రహం పొంది, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలిని దేవరకొండ శాశనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో శివాలయం గుడి ఆవరణలో శ్రీశ్రీశ్రీ సంతోషి మాత 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ సంతోషి మాత అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్దన్, ఊరే లక్ష్మణ్, సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, రామిని నాగేష్, మద్దెల కృష్ణ, భాస్కర్, గ్రామ

## నీటి గుంటలో పడి వ్యక్తి మృతి

కేతేపల్లి, జనవరి 02, (ప్రభాతవార్త):



మృతుడు రూపాని నర్సయ్య తండ్రి అబ్బయ్య, వయస్సు 42 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి కూలి, శివాలయం వీధిఅను అతను ఇనుపాముల గ్రామ శివారులో పనికి వెళ్ళి తిరిగి ఇంటికి వెలుతుండగా మూర్చలు రావడం వలన ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి చనిపోగా ఈరోజు శవాన్ని గుర్తించారు. భార్య రూపాని సైదమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - ఆర్డీవో జగదీశ్వర‌రెడ్డి





గరిడేపల్లి,జనవరి 2 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మండలంలోని కీతవారిగూడెం,గరిడేపల్లిలో ప్రజాపాలన కార్య క్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు లబ్ధి దారులు దరఖాస్తు చేసుకునే విషయంలో ఎలాంటి గందర గోళం అవసరం లేదని తెలిపారు. గతంలో రైతుబంధు, పించన్లు పొందుతున్నవారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరంలేదని, అభయహస్తంలో కావల్సిన వాటికోసం దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. లబ్దిదా రులు ఫారం నింపేందుకు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరంలేదని గ్రామపంచాయతీ కార్యాలయం వద్దనే సిబ్బంది నింపుతారని తెలిపారు. లబ్దిదారులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రభుత్వ సిబ్బంది సిద్దంగా ఉంటారని తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా మండలంలోని గరిడేపల్లి, కీతవారి గూడెం, రంగాపురం, కోదండరామపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. గరిడేపల్లిలో 976,కోదండ రాంపురం గ్రామంలో 177,కీతవారిగూడెంలో 927 రంగాపురం గ్రామంలో 220 దరఖాస్తులు అందినట్లు అధికా రులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పయిడిమర్రి రంగనాథ్,ఎంపిడివో వనజ, తహసిల్దార్ కవితరెడ్డి, సర్పంచు త్రిపురం సీతారాంరెడ్డి, ఏపివో సురేష్, కార్యదర్శులు పి.సురేష్,ధనమూర్తితో పాటు పలువురు నాయ కులు, అధికారులు, రెవిన్యూ,ఎంపిడివో కార్యాలయం అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంఘంబంధం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రీమ్ హోమ్స్ ప్లాన్స్అండ్ డిజైన్ క్యాలెండర్ ఆవిష్కరించిన

..ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ.2జనవరి,(ప్రభాతవార్త):



దేవరకొండ పట్టణ కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ భవనంలో మున్సిపల్ లైసెన్స్‌ప్లానర్ అండ్ సివిల్ ఇంజనీర్ షేక్ ఫయాజ్ ,వాస్తు ప్లానర్ సయ్యద్ నూరుద్దిన్‌ల ఆధ్వర్యంలో ప్రచురితమైన డ్రీమ్ హోమ్స్ ప్లాన్స్ అండ్ డిజైన్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బాలు నాయక్ ఘనంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలకోసం వేచి చూడకుండా తమకున్న చదువుకున్న నైపుణ్యంతో స్వశక్తితో ఎదగాలని సూచించారు. తాము చదువుకున్న చదువులో ప్రతిభ కనబరిచి ఇతరులకు ఉపాధి కలిగించేవిధంగా ఉండాలని తన నైపుణ్యాన్ని వెలికి తీసి మట్టిలో మాణిక్యంలా ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. అనంతరం గుమ్మడవల్లి జన చైతన్య యువజన సంఘం సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే బాలు నాయక్ దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్‌లకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గన్నెబోయిన మల్లేష్‌యాదవ్, శంకర్ నాయక్, చిలువేరు శ్రీనివాస్, జన చైతన్య యువజన సంఘం సభ్యులు కొత్తగొల్ల నరసింహయాదవ్, కొండమీది శంకర్ , నాగరాజు యాదవ్, ఇర్షాద్, ఇలియాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో డిపిఎమ్ఓ సృజయనాథ్ మృతి

నాగార్జునసాగర్, జనవరి 02, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ హిల్‌కాలనీకి చెందిన డిపిఎస్ఓ ఎడ్ల సృజయ్‌నాద్ (57) సోమవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. కొత్త సంవత్సరం ప్రారంభంలో మొదటి రోజునే రాత్రి పది గంటల సమయంలో గుండె నొప్పి రావడంతో సాగర్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే సృజన నాథ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఆయన మృతి పట్ల హిల్‌కాలనీలోని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, స్నేహితులు శోకసముద్రంలోమునిగారు. ఎప్పుడు అందరితో నవ్వుతూ పలకరించే వ్యక్తి హఠాత్తుగా మరణించడంతో పరిచయస్తు లందరూ విషాదంలో మునిగిపోయారు. హిల్‌కాలనీకి చెందిన సృజయ నాథ్ నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్‌గా ఉద్యోగిగా ప్రారంభించి అంచలంచ లుగా ఎదుగుతూ ప్రస్తుతం లెప్రసీ నిర్మూలన విభాగంలో డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్‌గా దేవర కొండలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో విధులు నిర్వ హిస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మంగళవారం నాడు నిర్వహించిన సృజయ్‌నాథ్ అంతిమయాత్రలో బంధుమిత్రులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పర్యటన

పెద్దఅడిశర్లపల్లి,జనవరి02,(ప్రభాతవార్త):



మండలంలో బుధవారంనాడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, జిల్లాపరిషత్ కా ంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభరాణిఐ.విరెడ్డిలు పర్యటి స్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య తెలిపారు, ఉదయం 9 గంటలకు మండలం లోని కోదండపురం గ్రామం లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం తో ప్రత్యేక పూజలు నిర్వహించును, మండలం లోని కా ంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా రఘువీర్ జన్మదిన వేడుకలు

హాలియా, (ప్రభాతవార్త). జనవరి 2:



టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హాలియాలోని ప్రధాన సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కుందూరు వెంకట్‌రెడ్డి కేక్‌నుకట్ చేసి రఘువీర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, పిల్లి అంజనేయులు, శ్రీహరి, నరేందర్, గోన్, పొదిల కృష్ణ, మామిడి సుధాకర్, కొంగరి రమణయ్య, నకిరేకంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు

## లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాలలో ప్రజాపాలన




*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రెండు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చీటి ఉమేష్‌రావు పాల్గొన్నారు, ప్రజాపాలనలో తహసీల్దార్ లగిశెట్టి భూపతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీపీ వంగ కరుణ, సర్పంచ్‌లు దొంతినేని చైతన్య, అక్కపల్లి సరళ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎంపీఓ రాజశేఖర్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రుణాలు యువత సద్వినియోగం చేసుకోవాలి

## నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

స్వయం ఉపాధి రుణాలను ప్రతీ ఒక్క యువత సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామానికి చెందిన సుధమాల మహేందర్‌కు సహకార బ్యాంక్ రుణం ద్వారా 9లక్షల 24వేల స్విఫ్ట్ కారును లబ్ధిదారునికి అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ యువత బ్యాంక్ ద్వారా కల్పిస్తున్న స్వయం ఉపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహకార బ్యాంక్ ద్వారా ఉన్నత చదువులు దదివే వారికి విద్యా అర్హత రుణాలు, గృహనిర్మాణాలు, పాల ఉత్పతి, చిన్న తరహా పరిశ్రమలు, కారు తదితర రుణాలు అందచేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ అందించే రుణాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మోతే రాజిరెడ్డి, సింగిల్ ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సింగిల్ విండో సిబ్బందితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసి తీరుతాము


## ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్




*పెగడపల్లి - ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఆమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శనివారం పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన సభలో పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల వద్దకు పాలన తీసుకవస్తూన్నామని, నాయకులము కాదని సేవకులమని అన్నారు. అన్ని దరఖాస్తులకు ఒకే పామ్ నింపి ఇవ్వాలని, అధికారులు ప్రజలకు సహకరించాలన్నారు. గ్రామ పాలకవర్గం నూతనంగా ఎన్నికై గ్రామానికి వచ్చిన విప్ లక్ష్మణ్‌కుమార్‌ను గజమాలతో ఘనంగా సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా ప్రత్యేక అధికారి పిడి లక్ష్మీనారయణ, ఎంపిడివో పుల్లయ్య, సూపర్‌డెంట్ చక్రధర్, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, నాయకులు బుర్ర రాములు గౌడ్, ఒరుగల శ్రీనివాస్, సంది మల్లారెడ్డి, కడారి తిరుపతి, ఇస్లావత్ రవినాయక్, సింగసాని స్వామి, చాట్ల విజయభాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం అనీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు



*సిరిసిల్ల (ముస్తాబాద్), ప్రభాతవార్త.*

ముస్తాబాద్ మండల కేంద్రంలో రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆధ్వర్యంలో విద్యా బోధనలు కాకుండా క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు రైతులు పండించే పంటలపై అవగాహన కల్పించడం కోసం వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లారు. పంట పొలాల్లో పంటలకు భూమి ఎలా తయారు చేయాలనేదానితోపాటు దుక్కి దున్నడం, నాట్లు వేసే విధానం తదితర అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య మాట్లాడుతూ చదువుతోపాటు క్షేత్ర స్థాయిలో అనుభవం చాలా అవసరమైన పుస్తకంలో చదివేది వేరు క్షేత్ర స్థాయిలో మరొక రకంగా ఉంటుందని, ముఖ్యంగా పంట వేసినప్పటి నుంచి దిగుబడి ఇంటికి వచ్చే దాకా చేసే పనులు, రైతులు కష్టపడే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరేష్, ఉపాధ్యాయురాలు పద్మ, మంజూల, సంధ్య, అపర్ణ, భాను, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధు గోవును సంహరించిన గుర్తు తెలియని దుండగులు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*



శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలో సాధు గోవును సంహరించిన ఘటన చోటుచేసుకుంది. మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల పద్మ కుమారస్వామి కుటుంబ సభ్యులు ఓ గోవును సాదుకుంటున్నారు. సోమవారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆ గోవును అపహరించి గ్రామ చివర నిర్మానుశ్య ప్రాంతానికి తీసుకువెళ్ళి దానిని సంహరించారు. ఆ సాధు గోవుకు చెందిన దుండగులు కోసి పడివేసిన కాలును ఓ శునకం తీసుకువచ్చి గాజుల పద్మ కుమారస్వామిలు నివసిస్తున్న పరిసరాలలో వేసింది. అది చూసిన కుటుంబ సభ్యులు ఆ కాలు వారు సాదుకుంటున్న గోవుదని నిర్ధారించుకుని కన్నీరు మున్నీరు గా విలపించారు. అనుమానితులపై కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పురగిరి క్షత్రియ క్యాలెండర్ ఆవిష్కరణ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం ఆధ్వర్యంలో సంఘ కుల బాంధవులందరూ కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ముందుగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మండ సాయి ప్రణీత్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పెరిక కుల బాంధవులందరూ సుఖ సంతోషాలతో, ఐకమత్యంగా ఉండి సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు లగిశెట్టి చంద్రమౌళి, ఎంబడి పోచన్న, ఎల్.ప్రకాష్, దుండే ప్రశాంత్, రావుల సందీప్, అభిలాష్ తదితరులున్నారు.

## 30వ డివిజన్ ప్రజా పాలన వార్డు సభ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న 30వ డివిజన్‌లో మంగళవారం ప్రజా పాలన వార్డు సభ జరిగింది. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పాల్గొని అభయ హస్తం దరఖాస్తులను మంగళవారం స్వీకరించారు. కార్యక్రమంలో కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టెలికాం అడ్వైజరీ కమిటి సభ్యురాలిగా పాపని వనజవాసుదేవ్

**చిట్యాల రూరల్, జనవరి 02,ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికిచెందిన బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవ్ టెలికాం అడ్వైజరీ కమిటి (టిఏసి)సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈమేరకు కేంద్ర ప్రభు త్వం ఆశాఖ నుండి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొన్నేళ్ళుగా ఆమె పార్టీలో వివిధ హోదాలతోపాటు, ఆ గ్రామ వార్డు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె సేవలను గుర్తించిన పార్టీ టిఏసి సభ్యురాలిగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పాపనివనజా వాసుదేవ్ మాట్లాడుతూ టెలి కమ్యూనికేషన్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించి, సేవలను మరింత మెరుగుపరిచేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బిజెపికేంద్ర రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు స్థానిక నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు చిట్యాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**చిట్యాల రూరల్, జనవరి 02,ప్రభాతవార్త:**

చిట్యాల మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం నేడు (బుధవారం ) ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. ఎంపిపికొలను సునీత వెంకటేశం గౌడ్ అధ్యక్షతన ప్రారంభమయ్యే ఈ సమావేశానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిధిగా హాజరుకానున్నారు. మండలంలోని అన్నీ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులతో పాటు వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లోని సమస్యలపై సభ్యులు చర్చించనున్నారు.

## రిమాండ్ ఖైదీ మృతిపై 9న బహిరంగ విచారణ

**దేవరకొండ,2జనవరి,ప్రభాతవార్త:**

గర్నెకుంట గ్రామం ,పెద్దవూర మండలానికి చెందిన విస్రాది వెంకటయ్య(34) రిమాండ్ ఖైదీగా ఉంటూ 17/04/2021న మరణించారు. వెంకటయ్య మృతిపై జనవరి 9న మెజిస్ట్రియల్ విచారణ చేపట్టనున్నట్లు ఆర్డీవో శ్రీరాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ఈ విచారణకు హాజరు కావాలని ఆర్డీవో పేర్కొన్నారు కలెక్టర్ ఆదేశాల మేరకు దేవరకొండ పట్టణంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బహిరంగ విచారణ చేయనున్నట్లు విచారణ అధికారి ,ఆర్డీవో శ్రీరాములు తెలిపారు.

## ఎస్సీఎస్టీబిసి మరియు జనరల్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**తిప్పర్తి, జనవరి 02, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వంచే నడుపబడుతున్న ఎస్సీ/ఎస్టీ/బిసి మరియు జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ (5) తరగతి ప్రవేశ పరీక్ష కొరకు నోటిఫికేషన్ వెలువడిందని తిప్పర్తి పాఠశాల ప్రిన్సిపాల్ తీగల అంజయ్య తెలిపారు. ఆఖరు తేది 6.1.2024, పరీక్ష తేది 11.2.2024, అర్హత 2023 24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతూ ఉండాలి. అవసరమైన పత్రాలు 1పాస్‌ఫోటో, 2.కులము సర్టిఫికేట్, 3.బోనఫైడ్ సర్టిఫికేట్, దరఖాస్తు రుసుము రూ.100లు చెల్లించవలెను ప్రిన్సిపాల్ తీగల అంజయ్య తెలిపారు.

## అయోధ్య రాముని అక్షింతలు

**నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త**

అయోధ్య నుండి ప్రతి ఇంటికి పంచడానికి దేశంలోని అన్ని గ్రామాలకు శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర నుండి వచ్చిన అక్షింతలను గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకువచ్చారు విశ్వహిందు పరిషత్ నాయకులు శ్రీనివాసా చారి మరియు ఇతర భక్తులు.స్వామి వారి అక్షింతలను తలపై మోయగలిగే భాగ్యం కలిగినందుకు గ్రామస్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.



## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**బీబీనగర్, జనవరి 2 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో గురుస్వామి విద్యా సాగర్, రాజమల్లేశం(బాబు)ల ఆధ్యంలో దొడ్డి రమేష్ ఇంట్లో ఘణంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బండమీది శ్రీరామ్‌గౌడ్, అరిగె వెంకటేశం, శివగల్ల ఇస్తారి, గాండ్ల రవి, దేశం శ్రీకాంత్, జంగారెడ్డి, మహేష్, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, మీసాల నర్సింహా, నంద హరిష్, ప్రవీణ్ తదితరులున్నారు.

## జనవరి 7 నుండి సంక్రాంతి సెలవులు

**నార్కట్‌పల్లి జనవరి 2 ప్రభాతవార్త**

జనవరి 7 నుండి 15 వరకు మహాత్మాగాంధి యునివర్సిటీకి సంక్రాంతి సెలవులను ప్రకటించారు.యునివర్సిటి పరిధిలోని అన్ని కళాశాలలకు ఇది వర్తిస్తుందని రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నెల 16 నుండి తిరిగి తరగతులు ప్రారంభమవుతాయని పండుగ రోజులు మినహా విశ్వవిద్యాయలంలోని అన్ని కార్యాలయాలు యధావిధిగా విధులు నిర్వహిస్తాయని అన్నారు.

## ఘనంగా రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**త్రిపురారం.2జనవరి,ప్రభాతవార్త:**



టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు,మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్పీటిసి ధనావత్ భారతి,వైస్ ఎంపిపి అవిరేండ్ల మట్టయ్య జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు గోపగాని మాధవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి అంబటి రాము, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.హుస్సేన్, అనుముల వెంకట్‌రెడ్డి, అనంతరెడ్డి, నారాయణ, కసిరెడ్డి నరేష్, పిబి శ్రీనివాస్, పిబి రవి, పద్మ నగిరి శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.

## రఘువీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ నాయకులు

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 2:**



టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు మంగళవారం రఘువీర్ నివాసంలో వారినిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రఘువీర్‌రెడ్డికి పుష్పగుచ్చాలను అందజేసి, శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలను తెలియ జేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మజ్జిగపు అశోక్‌రెడ్డి, ఎమ్ఎన్ఆర్ పౌండేషన్ చైర్మన్ మందా నరేందర్‌రెడ్డి, కుకడపు అంజనేయులు, వెంపటి శ్రీనివాస్, చల్లా మట్టారెడ్డి, గోనే నరేందర్, గౌని రాజారమేష్‌యాదవ్, పాండునాయక్, నరేష్‌నాయక్, రావుల రాంబాబు, రావుల శ్రీను, కోట నాగిరెడ్డి, పోషం రాజశేఖర్‌రెడ్డి, సాజిద్, పంగ మల్లీ, పంగ రవి, కట్ల అజయ్, పాలెం సతీష్ తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం.2జనవరి,ప్రభాతవార్త:**




ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు చేరేందుకు ఉద్దేశించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్పీటిసి ధనావత్ భారతిలు అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మండలంలోని నీలాయిగూడెం, కంపాలపల్లి, వస్రానంతండా, బాబుసాయిపేట గ్రామాలలో టీం లీడర్లు తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిడివో ఆర్ అలివేలు మంగమ్మ, ఎంపివో ధూపాటి భిక్షంరాజు, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సత్యప్రభల ఆధ్వర్యంలో అధికారుల బృందం లబ్ధిదారునుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిమట మట్టయ్య,నగర గౌతమి, కలగాని శ్రవణ్, ముడిమాళ్ల కొండమ్మ, ఏఈలు రవీందర్‌రెడ్డి,వెంకట్‌రెడినడ, ఏపివో శ్యామల, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ఏఈవోలు స్వాతి, క్రాంతి, నాగరాజు, స్వాతి,తదితరులు ఉన్నారు.

## లొంకకేసారం లో అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

**రామగిరి-ప్రభాతవార్త**



రామగిరి మండలం లొంకకేసారం గ్రామానికి అయోధ్య రామ మందిరం నుండి తీసుకువచ్చిన రాములవారి అక్షింతలు సర్పంచ్ ఎండి.మంజూర్ ఆద్వర్యంలో గ్రామస్తులతో కలిసి కల్వచర్ల వేణుగోపాల స్వామి ఆలయం నుండి లొంకకేసారం గ్రామంలోని హనుమాన్ ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించారు.హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి,అనంతరం ఇంటింటికి పంపిణీ చేశారు.సర్పంచ్ గా లొంకకేసారం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సర్పంచ్ ఎండి మంజూర్ ముస్లీం అయినప్పటికీ కులమతాలకు అతీతంగా మండలంలోని హిందూ దేవాలయాల అభివృద్ధి కొసం అనేక సార్లు తనవంతు సహాయం చేయడం జరిగింది.ఈ క్రమంలోనే గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రాములవారి తలంబ్రాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బేగంపేటలో ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం

**రామగిరి-ప్రభాతవార్త**

మండలంలోని బేగంపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో కళాకారులు ఈదునూరి పద్మ తన బృందంతో మహాలక్ష్మి,ఇందిరమ్మ ఇల్లు,గృహజ్యోతి,అభయహస్తం,రైతు భరోసా పథకాల పైన అవగాహన కల్పిస్తు మాట,పాట రూపం లో ప్రజలను చైతన్యం చేసె ప్రయత్నం చేసారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ,మండల స్పెషల్ ఆఫీసర్,ఎమ్మార్వో,ఎంపీఓ,సర్పంచ్,కార్యదర్శి,కళాకారులు డిల్లీ,జనగామ రాజనర్సు ,రమాదేవి,సానగొండ రవిందర్,జక్కుల స్వప్న,స్పందన,జన్నె స్వేత,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా నరేందర్‌యాదవ్

మోత్కూర్ ప్రభాతవార్త:



యాదవ హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా గొర్ల నరేందం యాదవ్ నియమింపబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నాపై నమ్మకంతో నేడు నన్ను యాదవ హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కార్య దర్శిగా నియమించినందుకు యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్‌కి హృదయ పూర్వక ధన్యవాదములు అని, నా యొక్క నియామకం నాకు సహకరించిన యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవకి, యాదవ హక్కుల పోరాట సమితి నాయకులకు నా యొక్క కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల హక్కుల కొరకు, ఉన్నతి కొరకు కష్టపడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్థికసాయం అందజేత

డిండి,జనవరి 2, ప్రభాతవార్త



డిండిమండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో కటికేర్ల సవారీ మృతి చెందాడు. మంగళవారం డిండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 15వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పోలం శ్రీనివాస్, మేకల కాశన్న గిరమోని శ్రీను పోలం లక్ష్మణ్ బల్మూరి సాయిబాబా, కటికర్ల శ్రీను గాజుల అంజనేయులు తవిటి సైదులు నూకం అంజి కటికర్ల కరుణాకర్ కటికర్ల సుధాకర్ కటికర్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట కేంద్రంపై దాడి

నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలోని రామాపురం రోడ్డులో ఒక పేకాటకేంద్రంపై పోలీసుల దాడిలో 7గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ మంగళవారంసాయంత్రం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంరోడ్డులో ఐలాపురం లక్ష్మి భర్త ప్రసాదరావు గృహంలో పేకాట,జూదం నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట సిసిఎస్ పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు నేరేడుచర్ల పోలీసులతో కలిసి దాడి చేసినట్లు తెలిపారు. గృహంలో పేకాట, జూదం ఆడుతున్న రామినేని శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీను, పోకల వెంకటేశ్వర్లు, సంద్యాల సైదులు, గుత్తికొండ హరినారాయణరెడ్డి, వడత్యా లాలు, కొండ నాగయ్యలను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 7 సెల్‌ఫోన్లు, 3 బైక్‌లు, రూ.19వేలు నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ తెలిపారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి

నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం ముకుందాపురంలో మంగళవారం తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు బొమ్మకంటి బుచ్చయ్య (67) మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐపి.పరమేష్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం బొమ్మకంటి బుచ్చయ్య సోమవారంసాయంత్రం ముకుందాపురంగ్రామంలోని మలికంటి కోటయ్య పొలంలోని తాటిచెట్టు కల్లు గీసేందుకు చెట్టు ఎక్కుతుండగా కాలు జారి చెట్టుపై నుండి పడ్డాడని, అదే సమయంలో అక్కడే ఉన్న మల్లికంటి కోటయ్య వెంటనే కోటయ్య కుటుంబసభ్యులకు తెలపగా వెంటనే మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య వీరమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య వీరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించినట్లు ఎస్ఐ పరమేష్‌తెలిపారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

చింతలపాలెం జనవరి 2 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక పాలన అధికారి ఎం.నాగేందర్ అన్నారు.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం 5 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మండలకేంద్రంలోని చింతల పాలెం, దొండపాడు, గుడిమల్కాపురం, తమ్మవరం గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ కొసం గ్రామసభలు నిర్వహించారు. చింతలపాలెం గ్రామపంచాయితీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోపాల్గొని ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాపాలన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులకు విధిగా రశీదులు తీసుకోవాలని సూచించారు. జనవరి 6వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. మంగళవారం 5431 దరకాస్తులు స్వీకరించామని తెలిపారు. 12 గ్రామ పంచాయితీల ద్వారా 9049 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో జగదీష్, ఎంఆర్‌వో సురేందర్‌రెడ్డి, కరెంటు ఏడి, ఏఈ, టిసి రవి, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి





మోత్కూర్ ప్రభాతవార్త:

మంగళవారం అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి స్థానిక ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. రాగిజావ త్రాగుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. రాగి జావ యొక్క ప్రాముఖ్యత, మధ్యాహ్న భోజనంలో అందిస్తున్న పౌష్టికాహారం విలువను తెలిపి విద్యార్థులను పౌష్టికాహారం గురించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలిస్తూ ఎం.ఎంబీలో పూర్తి చేసిన పనులను, విద్యార్థుల ఫర్నీచర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాలలో అమలు అవుతున్న కార్యక్రమాల గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న కార్మికులతో మాట్లాడారు. స్థానిక భవిత కేంద్రంను కూడా సందర్శించారు. అడిషనల్ కలెక్టర్, విద్యార్థులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల నిర్వహణ పట్ల అడిషనల్ కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిడి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయినిలు కె.అరునాదేవి, కె.సౌజన్య, బి.లలిత, ఆర్.జ్యోతి, ఉపాధ్యాయుడు ఏ.సత్తయ్య, లక్ష్మి, ఎంఆర్‌సీ స్టాఫ్ ఉమారాణి, మోహనాచారి, పుష్ప, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

– సర్పంచ్ మేరెడ్డి పుష్పలత

నిడమనూరు, జనవరి 02, ప్రభాతవార్త:



అభయహస్తం గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మేరెడ్డి పుష్పలత అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రం రైతు వేదికలో అభయహస్తం దరఖాస్తుల కోసం ప్రజలు బారులు తీరారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పేద కూలీలు, నిరుద్యోగ యువకులు, మహిళలు, వృద్ధులు, ప్రతి కుటుంబం ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకునే వారు ఈ నెల 6వ తేది లోపు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారాలు అందరికి అందుతాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, నాయకులు చిన్న వీరయ్య, రమేష్, సూపరిండెంట్ భువనగిరి రమేష్, సెక్రటరీ మధు, రీస్కా, అంగన్‌వాడీలు రాజేశ్వరి, సుగుణమ్మ, పద్మ, సైదాబేగం, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం టిఎస్ యుటిఎఫ్–2024 వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఓట్ కమిటి మెంబర్ బి.సైదులునాయక్, నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు వై.కృష్ణయ్య, మండలశాఖ ఉపాధ్యక్షురాలు ఎం.మాధవి, సీనియర్ నాయకులు నాగండ్ల నర్సింహారావు, బి.వెంకట నర్సయ్య, కె.వెంకటేశ్వర్‌రావు, వి.రమేష్, ఎ.అన్నపూర్ణ, వై.నర్సకుమారి, ఎండి.రషీద్‌ఖాన్, ఎం.కృష్ణప్రసాద్, కె.శ్రీనివాస్, బి.జైహింద్, కె.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను పట్టణ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మోత్కూర్ ప్రభాతవార్త:

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మోత్కూర్ పురపాలక సంఘ పరిధిలోని 8వ వార్డు అంగడి బజార్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇట్టి పథకాలను పట్టణ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కౌంటర్ ఇన్చార్జిల పనితీరును పర్యవేక్షించారు. ప్రతి ఒక్కరికి దరఖాస్తు తీసుకున్నట్లు రిసిప్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది శ్రవణ్ పాల్గొన్నారు.



## గడపగడపకు రాములోరి అక్షింతలు

**నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త**

దశాబ్దాల ఎదురుచూపు తరువాత హిందువుల కల సాకారమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రామ జన్మ భూమి అయోధ్యకు వెళ్ళలేక పోయినా శ్రీ రాముని ఆశర్వాదం ప్రతి ఇంటికి చేరేవిధంగా శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి సౌజన్యంతో దేశంలోని ప్రతి గడపకు ఆయోధ్య శ్రీ రామలల్లా ప్రాణప్రతిష్ఠ అక్షింతలు అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెరుకున్న శ్రీ రామలోరి అక్షింతలను గడప గడపకు అందజేయు కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ రాములవారి ఫోటో ,కరపత్రం, శ్రీ రామలల్లా ప్రాణప్రతిష్ఠ అక్షింతలను ప్రతి ఇంటికి అందజేశారు. శ్రీ రామకరసేవక్ పాలువాయి భాస్కర్‌రావు, విహెచ్‌పి నాయకులు శ్రీ ఏలూరి వెంకటేశం, బిల్లకంటి శ్రీ కాంత్ ల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపిటిసి బొక్క కనకమ్మ భూపాల్ రెడ్డి, శ్రీ రామశిలన్యాస్ సేవకులు పసునూరి రాధాకిషన్ కమలమ్మ , ఏలూరు వెంకటేశం పద్మ దంపతులు, పాల్వాయి ప్రసాద్ ధనలక్ష్మి, బిల్లకంటి శ్రీకాంత్‌లకు మరియు పలు వార్డులలో పంపిణీ చేశారు.



## మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

### గత ప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లను సరిదిద్దుతాం : ఎమ్మెల్యే వీరేశం




**నార్కట్‌పల్లి, జనవరి 2 ప్రభాతవార్త**

గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలులో జరిగిన లోటుపాట్లను సవరించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను అర్హులందరికీ అందేలా చూస్తామని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించి మాట్లాడారు. ఆరు గ్యారంటీ స్కీముల పథకాలను అర్హులందరికీ అందేలా చూడడమే కాకుండా గత ప్రభుత్వం లాగా కొన్ని వర్గాల వారికే కాకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రూషన్ కార్డులు కూడా వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నార్కట్‌పల్లి మండల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, అమ్మనబోలు మండల కేంద్రం ఏర్పాటు పనులను పురోగమింపచేస్తానని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి,గన్నెల శివప్రసాద్ చారి, చెర్వుగట్టు మాజీ డైరెక్టర్ గౌలికర్ శ్రీనివాస్, తెలంగాణ మలిదశ పోరాట నాయకులు షేక్ యునస్ , సమ్మద్, కనకయ్య,నాయకులు , కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఆరు గ్యారంటీ పథకాలు అమలు : ఎమ్మెల్యే కుంభం



**బీబీనగర్, జనవరి 2 ప్రభాతవార్త**

గతంలో ఎన్నిడూ లేని విధంగా చెప్పింది చేప్పినట్లుగా చేసి చూపించేదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని, రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పథకాలను పారదర్శకంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దివంగత సిఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. చెప్పింది చేసి చూపించే ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. రాష్ట్రం ఏర్పాడిన తర్వాత 10 ఏళ్ల కేసిఆర్ ప్రభుత్వం హాయాంలో ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. పేదవాడికి ఇండ్లు ఇంటి స్థలాలు వచ్చిన దాఖలాలు లేవన్నారు. ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ, రైతులు రుణమాఫీ సరిగ్గా జరుగలేదన్నారు. ధనిక రాష్ట్రంలో కూడా ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగాయన్నారు. పేదోడి పట్ల మనస్సు ధైర్యం ఉండాలి అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమౌతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేసి ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారన్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపుతో పేద ప్రజలకు ఎంతో దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, ఎంపిటిసిలు గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, డిఆర్‌డిఎ పిడి నాగారెడ్డి, ప్రత్యేక అదికారి అన్నపూర్ణ, ఎంపిడిఓ శ్రీవాణి, తహాశీల్దార్ శ్రీధర్ తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన: ఎమ్మెల్యే

**చిట్యాల రూరల్, జనవరి 02, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలై భారం మోపకుండా పారదర్శక, నీతివంతమైన సంక్షేమ పాలన అందిస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి, తాళ్ళవెల్లంల గ్రామల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన హాజరై లబ్దిదారుల నుండి అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వ పనుల వేగవంతం కోసం సంబంధించిన రాష్ట్ర మంత్రులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం అమలు చేశామని ఆరోగ్యశ్రీ రూ.10లక్షల వరకు పెంచామని చెప్పారు. పేదలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీల పథకాలను అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టామని అన్నారు. ప్రజలు సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండొద్దని తెలిపారు. దళారులు వ్యవస్థ ఉండొద్దని న్యాయపరంగా పేదలకు ఇబ్బందులు ఉండొద్దని తెలిపారు. దళారులు వ్యవస్థ ఉండొద్దని, న్యాయపరంగా పేదలకు ఇబ్బందులు ఉండొద్దని తెలిపారు. అభయహస్తం దరఖాస్తులో అన్ని వివరాలు పొందుపర్చాలని ఆరు గ్యారెంటీలను అర్హులైన లబ్దిదారులకు అందేలా చూస్తామనిచెప్పారు. త్వరలోనే వట్టిమర్తి వనిపాకల రహదారినిర్మాణ పనులు చేపడతామనితెలిపారు. ప్రస్తుతం ఫించను, రైతుబంధు పథకం లబ్దిదారులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అవసరం లేదన్నారు. గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. కష్టకాలంలో నాతో నడిచిన ప్రతి ఒక్కరికి



కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. వట్టిమర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డ చినవెంకట్‌రెడ్డి, సర్పంచులు జనగాం రవీందర్‌గౌడ్, బుర్రి రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు వడ్డెపల్లి లక్ష్మయ్య, ఎంపిడివో బి. లాజర్, తహశీల్దార్ దశరథ, ఎంపివో పద్మ, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు పోకల దేవదాసు, మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సింహ, నాయకులు జడల చిన్నమల్లయ్య బట్టు అయిలేష్ యాదవ్, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి న్యాయం చేస్తాం



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 2 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారుల సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి న్యాయం చేస్తానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హా మీ ఇచ్చారు. మంగళవారం హుజూర్‌నగర్ తెలంగాణ ఉద్యమకారుల జెఏసి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కు ఉద్యమకారుల సమస్యలపై ఉద్యమ నా యకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా తెలంగాణ ఉద్యమకారుల సమస్య లపై రాష్ట్రంలోనే మొదటిసారిగా హుజూర్‌నగర్ తెలంగాణ ఉద్యమకారుల కమిటి ప్రభుత్వం దృష్టికి తేవడం గర్వకారణమన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాలను గుర్తించి ప్రభుత్వ పథకాలలో, పదవులలో అవకాశం కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఉద్యమకారుల జెఏసి కన్వీనర్ మేకల నాగేశ్వరరావు మ ంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు చిలకరాజు అజయ్‌కుమార్, దొడ్డా నర్సింహారావు, ఎడ్ల విజయ్,ముస్కుల చం ద్రా రెడ్డి, వల్లపుదాసు రాజు, షేక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన నకిరేకల్ యంపీపీ



**నకిరేకల్, జనవరి 2, ప్రభాతవార్త**

నకిరేకల్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు పర్యవేక్షించారు. అనంతరం గ్రామంలో పర్యటించిన యంపీపీ మురికి కాలువలను శుభ్రం చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

## ప్రజా పాలన సభలను సందర్శించిన కలెక్టర్

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 2 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంతో పాటు మర్రిబావితండాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలను జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే ఆకస్మికంగా సందర్శించి ధరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణలో రిజిస్ట్రేషన్ల తీరును పరిశీలించిన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కృష్ణ, స్పెషల్ ఆఫీసర్ జైపాల్‌రెడ్డి, ఎంపిడిఓ రాములు ఎంపిఓ నర్సింహారావు, కార్యదర్శి సునిత, సర్పంచు తులసి తదితరులున్నారు.



# ప్రజా పాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

*గోగువారిగూడెం(మిర్యాలగూడరూరల్),జనవర 2 ప్రభాతవార్త*

ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మండల టీమ్‌లీడర్, అర్‌డబ్ల్యుఎస్ ఎఇ మౌనిక అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటిల దరఖాస్తు కార్యక్రమాన్ని టీమ్‌లీడర్ మౌనిక, సర్పంచ్ దాములూరి రంగారావు, ఎపిఓ కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ఈనెల 6 వరకు కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించిన అప్లికేషన్ ఫార్మాలు ఉచితం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మధు, పోశయ్య, పంచాయతీ కార్యదర్శులు చందర్‌నాయక్, వీరా, వినయ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నజీమా, అంగన్‌వాడీ టీచర్లు జంగ మల్లేశ్వరమ్మ, బందనకంటి ఝాన్సీ,ఎఎన్‌ఎంలు పద్మ, జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉట్ల శ్రీలత, విఓఎలు దైద యశోద, పురం స్వాతి, అశావర్కర్ దైద శకుంతల, మాజీ ఉపసర్పంచ్ జంగ వెంకటయ్యయాదవ్, ఉట్ల వెంకటేశ్వర్‌రావు, దైద మురళిమోహన్, గ్రామ సిబ్బంది దైద నాగయ్య, నీరుడు రాముడు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జనవరి 2 ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ప్రజాపాలన అభయహస్తం అరు గ్యారంటిల కార్యక్రమాన్ని మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించిందని, ఈనెల 6 వరకు నిర్వహించే అరు గ్యారంటిలకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మరో నెల రోజుల్లోనే కొత్త రేషన్‌కార్డులు అందజేస్తుందన్నారు. అనంతరం అర్హులైన గ్రామస్తులందరికి దరఖాస్తుల ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, స్పెషలాఫీసర్ జూలకంటి వెంకట్‌రెడ్డి, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటమ్మ, మహబూబ్‌అలీ, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, అంగన్‌వాడీ, అశావర్కర్లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

## మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*వెంకటాద్రిపాలెం(మిర్యాలగూడరూరల్), జనవరి 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అరు గ్యారంటిలను సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అరు గ్యారంటిల పథకాల్లో భాగంగా మంగళవారం మండలంలోని యాద్గార్‌పల్లి, వెంకట్రాదిపాలెం, కొత్తగూడెం, రాయినిపాలెం, గోగువారిగూడెం గ్రామాల్లో నిర్వహించినట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. వెంకట్రాదిపాలెం ప్రజాపాలన కార్యక్రమంలో అమె మాట్లాడుతూ గ్రామసభల ద్వారా స్వీకరించే దరఖాస్తుల ఫారాలను లబ్ధిదారులకు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని, దరఖాస్తుతో పాటు దరఖాస్తుదారు పాస్‌ఫోటో, అవసరమైన ధృవపత్రాలను అందజేయాలన్నారు. రేషన్‌కార్డు కొరకు దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు ప్రత్యేకంగా అందజేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం అయా గ్రామాల్లో గ్రామసభలు ముగిసినప్పటికీ లబ్దిదారులందరూ అందోళన చెందకుండా ఈనెల 6 వరకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. అనంతర వెంకట్రాదిపాలెం గ్రామసభలో దరఖాస్తులను సర్పంచ్ బారెడ్డి అశోక్‌తో కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్‌డబ్యుఎస్ ఎఇ ఉమా, సీనియర్ అసిస్టెంట్ భదర్వాజ్, ఉపసర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు కొండలు, వెంకటేశ్వర్లు, డిసిసి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సైదిరెడ్డి, పంచాయతీకార్యదర్శులు బీరవోలు సోమిరెడ్డి, శివ, రమేష్, సుచరిత, సాహేరా, సుష్మా, అపరేటర్ మణి, రెవిన్యూ సిబ్బంది అనిత, మృధుల, అంగన్‌వాడీ టీచర్లు, అశావర్కర్లు, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.



# కెటిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 2 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని తెలంగాణభవన్‌లో బిఆర్‌ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును మంగళవారం హుజూర్‌నగర్‌మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో హు జూర్‌నగర్‌లో బిఆర్‌ఎస్‌పార్టీని మరింత బలోపేతం చేస్తూ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపాలని కోరారు. వచ్చే ఎమ్మెల్సీ, ఎంపి ఎన్నికల్లో పార్టీ నా యకులను, కార్యకర్తలను ఐక్యం చేసి పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు.తెలంగాణ తొలి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌తోపాటు బిఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లపుడు అండగా ఉంటుందని శానంపూడి సైదిరెడ్డికి హామీ ఇచ్చారు.



# నేటి నుంచి ప్రతిష్ట మహోత్సవాలు

*మోతె, జనవరి 2, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 3 నుంచి 6 వరకు నిర్వహించబడునని దేవాలయ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న గణపతి పూజ, పుణ్యాహవచనం, గ్రామ తోరణ బందనము, 4న యాగశాల ప్రవేశం, అఖండ ప్రతిష్ట, షోడశస్తంభ పూజ, ప్రధాన కలశ స్థాపన, మండాపరాదనం, అగ్ని ప్రతిష్ట, యజ్ఞములు, జపములు, 5న మహిళలచే కుంకుమార్చన, విగ్రహమూర్తులకు కుంకుమోదక, హరిద్రాద్రి వాసములు, 6న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడునని కావున భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరణ

*మోతె, జనవరి 2, ప్రభాతవార్త:*



ప్రజా పాలన మంగళవారం మండల పరిధిలోని గోపతండా, సర్వారం, కూడలి, అన్నారుగూడెం గ్రామాల్లో గ్రామసబలు నిర్వహించి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రంమలో జిల్లా నోడల్ అధికారి తిరుపతయ్య, మాదవరెడ్డి, తాసిల్దార్ ప్రకాస్‌రావు, ఎంపీడీఓ హర్సింగ్ నాయక్, ఏఈ మణికంఠ, డిటి. సూరయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి, గ్రామ నోడల్ అదికారి రాజేందర్, సర్పంచ్ నరసింహరావు, గ్రామ సెక్రటరీ సతీష్‌రెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# శాశ్వతంగా మూసి వేయించాలి

## మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి



*ఆత్మకూర్‌ఎస్, జనవరి 2, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో గల పెద్దగుట్టపై నిబంధనలకు విరుద్దంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న కేఎస్ఎన్ఆర్ స్టోన్ క్రషర్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని, రైతాంగానికి నష్టం కలిగించే విధంగా ఆత్మకూర్‌ఎస్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రషర్ ప్లాంట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకులు, బాదిత రైతులు నివాస గృహాల యజమానులు ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేటలో మాజీ మంత్రివర్యులు, రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, ఆత్మకూర్‌ఎస్ సర్పంచి తంగేళ్ల వీరారెడ్డి, అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్ నాయకులు కాకి కృపాకర్‌రెడ్డి, తంగేళ్ల పెద్దవీరారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే ప్రజలకు చేయూత

<u>పెన్‌పహాడ్, జనవరి 2, ప్రభాతవార్త</u>

: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనతోనే ప్రజలకు చేయూత లభిస్తుందని జెడ్‌పీసీఈఓ సురేష్, గ్రామ సర్పంచ్ తూముల శ్వేత సురేష్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆరు గ్యారెంటీలపై దరఖాస్తులు స్వీకరించారు. అదేవిధంగా అనంతారం గ్రామంలో జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీటితో పాటు మండలంలోని దుబ్బతండా, గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తులు స్వీకరించారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఇంచార్జి ఎంపీడీసీ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేస్, ఏఓ కృష్ణ సందీప్, ఎంఈఓ రవి, ఏపిఎం అజయ్, ఏపీఓ రవి, డాక్టర్ ఎర్రంశెట్టి కిరణ్‌కుమార్, ఏఈ పావని, అనంతారం గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జగదీష్‌రెడ్డి

<u>సూర్యాపేట, జనవరి 2, ప్రభాతవార్త:</u>



జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బీఆర్ఎస్ పట్టణ జాయింట్ సెక్రెటరీ కల్లెపల్లి మహేశ్వరి దశరథ ఆధ్వర్యంలో జగదీష్‌రెడ్డి మంత్రిగా గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన నూతన సంవత్సరా క్యాలెండర్‌ను సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ శ్రీనివాస్, రాష్ట్ర జైగౌడ అధ్యక్షులు నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ ఏపి వర్దన్ వర్ధంతి వేడుకలు

<u>ఆలేరు, జనవరి 2, ప్రభాతవార్త:</u>



అమరజీవి కామ్రేడ్ ఏపీ వర్దన్ ఎనిమిదో వర్ధంతి సీపీఐ పార్యాంక్స్‌లో వేడుకలు పురస్కరించుకొని మంగళవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తలు ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ బారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ కార్యదర్వి జాతీయ పేద ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం అనేక పోరాటం నడిపిన నాయకులు వర్దన్‌ని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మాటూరు జానమ్మ, చౌడబోయిన పరుశరాములు, గిరబోయిన స్వామి, పున్నబోయిన రవి, గొట్టిపాముల రాజు, పేరపు రాములు, సరళ అందాలు, నాగమణి, జహంగీర్, బిక్షపతి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

<u>మోతె, జనవరి 2, ప్రభాతవార్త</u>



: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రానికి ఆర్యవైశ్య సంఘం మండల అద్యక్షులు కొండా లక్ష్మయ్యకుమారుడు అజయ్, నిలిమ 50 వేల రూపాయులు వితరణగా ఇచ్చారు. పాఠశాలలో కొండా లక్ష్మయ్య కుటుంబ సభ్యులు గతంలో కూడా చాలా అభివృద్ధి పనులు చేపట్టారని, పాఠశాల అభివృద్ధికి వారి కుటుంబం ముందుకు రావడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్, వీరయ్య, అంగన్వాడి టీచర్ లలితా, సోమేశ్వరరావు, మీనారావు, నాగేశ్వరరావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

<u>మోతె, జనవరి 2, ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని మామిళ్లగూడెం ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ పల్లె అనిల్‌కుమార్ చేతుల మీదుగా టీఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. జిల్లా విఫో టీటీ కన్వీనర్ డి. లాలు మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలో జరుగుతున్న జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలే శీనయ్య, మండల ప్రధాన కార్యదర్శి దామళ్ల నరేందర్, పాఠశాల ప్రధానోపాద్యాయులు కె. రామనర్సయ్య, సిహెచ్ ఉపేందర్, ఈ. లింగారెడ్డి, ఏ వెంకట్‌రాంరెడ్డి, సైదులు, సత్యనారాయణ, నాగార్జున చారి, సిహెచ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## కొల్లూరుకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో అవార్డు

<u>ఆలేరు, జనవరి 2, ప్రభాతవార్త:</u>



ఈ నెల 29 30 తేదీల్లో కరీంగనర్‌లో జరిగిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 17, 48 కిలోల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్లూరుకు చెందిన విద్యార్థిని నోముల శిరీష సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీమతి బైరగాని లావణ్యని పాఠశాల ప్రధ ానోపాధ్యాయురాలు శ్రీమతి డి. పద్మక ుమారి, సంధ్య, బుషపాక రాములు, విజయ్‌కుమార్, కొడపాక సత్యనారాయణ, కొరుటూరు సత్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ గ్రామస్తులు అభినందించారు.

## ఆరు గ్యారెంటీలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం ఆర్‌డిఆర్

<u>పెన్‌పహాడ్, జనవరి 2, ప్రభాతవార్త:</u>



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతోనే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిదిలోని పొట్లపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల లబ్ది కోసం ప్రజలు దరఖాస్తుపారం నింపి అధికారులకు అందించి ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వం అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎంపీఓ నరేష్, ఆర్ఐ స్వప్న, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు తూముల సురేస్‌రావు, మాజీ జెడ్‌పీటీసీ రామినేని పుష్పవతి, పంచాయితీ కార్యదర్శి విద్యాదర్, అంగన్వాడి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవ పథకానికి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్

<u>పెన్‌పహాడ్, జనవరి 2, ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ విదులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆంగోత్ యాదగిరి రాష్ట్ర సేవ పథకానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా యాదగిరికి ఎస్సై వెంకన్నగౌడ్, ఏఎస్ఐలు తోటి ఉద్యోగులు అభినందనలు తెలిపారు. రానున్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ సేవా పథకాన్ని డిజిపి చేతుల మీదుగా అందుకోనున్నట్లు హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తెలిపారు. తమ సేవలను గుర్తించి సేవా పథకానికి ఎంపిక చేసిన ప్రభుత్వానికి ఉన్నతాదికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పెట్రోక్ బంక్‌ల వద్ద బారులు తీరిన వాహనదారులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



ప్రజా పాలనా కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులకు కలగకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును, కొన్ని కౌంటర్లను తిరిగి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అందరికీ దరఖాస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ..పథకాలు ఉదేశాలను వాటి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జునుకుల శ్యాంసుందర్‌చ, మండల తహసిల్దార్ దేశా నాయక్, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎవో దుర్గేశ్వరి, ఏఈఓలు, పంచాయితీ కార్యదర్శులుచ రెవిన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు మాదాపూర్, బిలియా నాయక్ తండ, చిన్న లక్ష్మాపూర్ గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైస్ ఎంపీపీ మహిదేవుని శ్రీనివాస్, ఎంపీడీవో మానే ఉమాదేవి, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రజా పాలనా కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులకు కలగకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును, కొన్ని కౌంటర్లను తిరిగి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అందరికీ దరఖాస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ..పథకాలు ఉదేశాలను వాటి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జునుకుల శ్యాంసుందర్‌చ, మండల తహసిల్దార్ దేశా నాయక్, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎవో దుర్గేశ్వరి, ఏఈఓలు, పంచాయితీ కార్యదర్శులుచ రెవిన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు మాదాపూర్, బిలియా నాయక్ తండ, చిన్న లక్ష్మాపూర్ గ్రామాల్లో



ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైస్ ఎంపీపీ మహిదేవుని శ్రీనివాస్, ఎంపీడీవో మానే ఉమాదేవి, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాలకు 12 చార్జింగ్ బల్బుల అందజేత

తిరుమలగిరి సాగర్, జనవరి 02, ప్రభాతవార్త:



బీసీ వెల్ఫేర్ గురుకుల బాలుర పాఠశాలకు ప్రజాసేవకుడు, బీఆర్ఎస్ నాయకులు పగడాల సైదులు యాదవ్ 500 రూపాయల విలువగల 12 ఆటోమేటిక్ చార్జింగ్ ఎల్ఈడీ బల్బులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాములుకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజలే నా ఊపిరిగా భావించి నాకు ఉన్నంతలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. అందులో భాగంగానే పాఠశాల విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున కరెంటు పోయినప్పుడు చీకట్లో ఇబ్బంది పడుతున్నారని నా దృష్టికి రావడంతో నావంతు సహాయంగా ఆటోమేటిక్ చార్జింగ్ ఎల్ఈడీ బల్బులను అందజేశానని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీరాములు, ఏటీపీ జ్యోతి, నాగరాజు, లక్ష్మణ్, నరేందర్‌రెడ్డి, కోటేష్, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కట్కూరి రాజు గౌడ్ గృహంలో పెండెం శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, సుబ్రమణ్య స్వామి పూజ, అమ్మవారి పూజ, అయ్యప్ప స్వామికి 18రకాల అభిషేకాలు నిర్వహించి అనంతరం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప నామస్మరణతో ప్రాంతమంతా మరుమోగింది. స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ గురుస్వాములు తిప్పారం నాగేష్, తిప్పారం బ్రహ్మం, బోరెడ్డి లక్ష్మీ నరసింహారెడ్డి, బోయిని కుమార్‌చ జూపల్లి గణేష్, కూరెళ్ల సందీప్ చారి, అన్నోజు సిద్ధయ్యచారి, శ్రీనివాస్, వినోద్ కుమార్, మడిగ బాలకృష్ణ, మణికంఠ, తేజ, ఆయూష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, జర్నలిస్టులు తునికి శ్రీనివాస్, జివిలికపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను పరిశీలించిన అదనపు కలెక్టర్

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని కోటమర్తి గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి మంగళవారం పర్యటించి ప్రజాపాలన గ్రామసభలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాపాలన దరఖాస్తులు పకడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలనలో దరఖాస్తు ఇవ్వలేకపోయిన వారి కోసం గ్రామపంచాయతీలో ఈనెల 6వ తేదీన వరకు ప్రత్యేక కౌంటర్ ద్వారా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కృష్ణ, తహశీల్దార్ శేషగిరిరావు, సర్పంచ్ చిప్పలపల్లి బాలు, ఎంపిటిసి పాశం యాదమ్మ, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు, ప్రభాతవార్త :

మండలంలోని చౌళ్ళరామారం గ్రామ ఆటో యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామారంలో ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడిగా మండల ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా ఎలిమినేటి వీరయ్య, సుల్తాన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పంగ వెంకన్న, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# టేకుల సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్యాగులు పంపిణీ

వలిగొండ, ప్రభాతవార్త :



మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదే గ్రామ నివాసి సీపీయం సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ వారి తల్లిదండ్రులు రేకల లక్ష్మమ్మ రామయ్యల జ్ఞాపకార్థం మంగళవారం విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, సర్పంచ్ చేగూరి భిక్షపతి, దాత రేఖల లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు ప్రభుత్వం వివిధ దాతల ద్వారా వస్తున్న అవకాశాలను వినియోగించుకుని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యలో రాణించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మార్చి నెలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి మండలంలో టేకులసోమారం స్కూల్‌ను మొదటి స్థానంలో నిలపాలని కోరారు. అదేవిధంగా మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కుటుంబసభ్యులు, గ్రామస్తులు దండెం నర్సిరెడ్డి, చేగురి నగేష్, నరహరి, చేగురి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనం ఏర్పాటు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నూతన సంవత్సరంను పురస్కరించుకుని మంగళవారం గ్రామ సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలతో పాటు కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌బాబు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దండెబోయిన పోచమల్లు, పాఠశాల హెచ్ఎం వాణి, ఉపాధ్యాయురాలు ఎలుగుల సుభాషిణి, వార్డు సభ్యులు మాదాపురం కృష్ణ, గుంటి సత్యమ్మ, కో.ఆప్షన్ సభ్యులు కుంభం రాజమణి, జాగిల్లపురం ఎట్టయ్య, అడ్వకేట్ సతీష్‌రెడ్డి నాయకులు రాళ్ళబండి సుగ్రీవచారి, గుంటి రమేష్, బాలిరెడ్డి, జాగిలాపురం సతీష్, గురు శ్రీశైలం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి 02 ప్రభాతవార్త

ప్రజలు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం మండలంలోని దేవరోని తండా, చిన్నఅడిశర్లపల్లి గ్రాంలో ప్రజాపాలనలో భాగంగా జరిగిన గ్రామ సభలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయ హస్తం గ్యారెంటీ పథకాల కోసం ఈ నెల 6వ తేది వరకు ఆయా గ్రామాల గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవచ్చునని సూచించారు. దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు ఇప్పిస్తామని చెప్పే వారి దళారుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ సూచన మేరకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులను గుర్తించి పథకాలను పంపిణీ చేస్తామని తెలిపారు. దరఖాస్తు పత్రాలను ఉచితంగా ఒకరోజు ముందుగానే గ్రామాల్లో పంపిణీ చేస్తారని ప్రజలు జీరాక్స్ కేంద్రాలు, మీ సేవ సెంటర్ల వద్ద దరఖాస్తు ఫారంలను డబ్బులకు కొనుగోలు చేసుకోవద్దని అన్నారు. దీంతో పాటు దేవరోని తండా గ్రామంలో మిర్చి సాగును పరిశీలించి దేవరకొండ నియోజకవర్గ పరిధిలో మిర్చి సాగుపై ఆరా తీశారు. మండల పరిధిలో 15 వేల ఎకరాలకు పైగా మిర్చి సాగు చేస్తూ



కారంపొడి తయారు చేసి పరిశ్రమను రూ.2 కోట్ల వరకు వడ్డిలేని రుణం అందజేస్తామని అన్నారు. మిర్చి సాగు చేస్తూ రైతుకు అధిక లాభాలు ఉంటాయని పత్తికి బదులు మిర్చి సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆయన వెంట దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, ఎంపిడిఓ బాలరాజురెడ్డి, తహసీల్దార్ దివ్యరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ప్రజాపాలన మండల ఇన్‌చార్జి ద్వారక, సర్పంచ్‌లు రాకేష్ నాయక్, గడ్డం శ్రీరాములు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు పాలనను సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం 02 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలన కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం జడ్పిటిసి ఎర్ర రజిత యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం ఐదు గ్యారెంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు పేదలకు వరమని అన్నారు. పథకాల అమలులో సందేహాలు వద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. అనంతరం దరఖాస్తులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ సుధాకర్, ఐబి ఏఈ రాములు, ఆర్‌ఎస్‌డబ్ల్యూఏ గంజి రాంబాబు, సర్పంచ్ బోడ నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ



జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి, గ్రామశాఖ అధ్యక్షులు భూపతి అంజయ్య, గరిగంటి శంకర్, నల్లగొండ శ్రీను, బోడ విజయ్, చిత్తలూరి వెంకన్న, బోడ అశ్విన్, వార్డు మెంబర్స్ మాచర్ల కళ్యాణ్, మిర్యాల భాస్కర్, గోనే యాదగిరిరెడ్డి, బోడ అరుణ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి 02 ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలోని వినాయక నగర్‌లో మంగళవారం శ్రీలక్ష్మి సరస్వతి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మి గణపతి సరస్వతి దేవాలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు దేవాలయ ప్రధాన అర్చకులు పాలా గణపతి శర్మ, పాలా సదాశివ శర్మ, దేరం జయప్రకాష్ శర్మ, శివప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. దేవాలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అర్చకుల సమక్షంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రతి ఒక్కరు దైవ భావాన్ని అలవర్చుకోవాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు. అనంతరం వినాయక్ నగర్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్ ప్రజాప్రతినిధులు అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, ఉమ్మడి నల్గొండ జిల్లా పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సైదులు, పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్,



ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎంపిటిసి జగన్ నాయక్, నీలా లక్ష్మయ్య, కోట్ల జగదీష్, లింగాల మధుసూదన్‌రెడ్డి, పాక లక్ష్మయ్య, శ్రీనివాస్, కిరణ్, గుమ్మడవల్లి మాజీ ఉప సర్పంచ్ షేక్ జహంగీర్, బక్కులయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీను, కలమ్మ, రాంసింగ్, బాల్‌సింగ్, లాలునాయక్, బూడిద మల్లేష్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

నాగారం 02 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. మంగళవారం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాలంటే తప్పక దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డిఈ కొండయ్య, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిఓ ధార శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చందన, సర్పంచ్ బిల్లా పుష్పమాల, ఏఈఓ సాయిరాజ్, నాయకులు పుల్లయ్య, శ్రీను, లింగస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తాం

మేళ్ళచెరువు జనవరి 2 ప్రభాతవార్త



మండలంలోని కందిబండగ్రామంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ అర్హు లందరికీ ప్రజాపాలన, ఆరు గ్యారంటీల పథకాలను అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాల గురించి, దరఖాస్తుల స్వీకరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమా ల్లో స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, సర్పంచ్ చంద్రపంగు అబ్రహాం, జిపి కార్యదర్శి షేక్ రశీద్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్ల పాటి వాసుదేవరావు, ఎంపివో వీరయ్య, మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, విద్యుత్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, మండల వైద్యాధికారి డా.వేణుగోపాల్, ఏ పిఎం శ్రీనివాస్, ఈసి సందీప్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకన్న, అన్నిశాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జాలకత్వ వద్ద శ్రమదానం చేసిన రైతులు

శాలిగౌరారం 02 ప్రభాతవార్త



శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే రాచకాల ప్రయాణం మార్గంలోని జాలకత్వ వద్ద ఆయకట్టు రైతులు శ్రమదానం చేసి పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించారు. ఇక్కడి నుండి నీరు వాగులోకి పోకుండా ఇసుక బస్తాలు వేసి ప్రాజెక్టులోకి వచ్చే విధంగా చేశారు. అదేవిధంగా గుర్రపు డెక్కను చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ శ్రమదానాన్ని రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్‌పై వెళ్లి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఉప సర్పంచ్ ఆకుల శీను, పడాల సైదులు, పెంబల శీను, సైదులు, యాదయ్య, లింగయ్య, పదిర లక్ష్మయ్య ఉన్నారు.

# స్వాతంత్ర సమరయోధురాలు మృతి

నాగారం 02 ప్రభాతవార్త

నాగారం మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు మరియు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు గుంతకండ్ల సుశీలమ్మ(90) మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ఆమె గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని స్వర్ణ హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మధ్యాహ్నం సమయంలో తుది శ్వాస విడిచారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి భర్త స్వతంత్ర సమరయోధుడు గుంతకండ్ల పిచ్చిరెడ్డి గత సంవత్సరమే కీర్తిశేషులయ్యారు.



# హుజూర్‌నగర్‌లో త్వరలో 8 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

## పనులను పరిశీలించిన నియోజకవర్గ ఇంచార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 2 ప్రభాతవార్త

ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, సినీనటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 8 అడుగుల విగ్రహం హుజూర్‌నగర్ పట్టణంలోని ఏర్పాటు ప్రారంభించనున్నారు. ఈ ప్రదేశంలో పార్టీ జెండాతో నూతన దిమ్మెను అలాగే పట్టణంలో తెలుగుదేశం పారీ ్ట కార్యాలయం, ప్రారంభించే కార్యక్రమాల పనులు ముమ్మరంగా కొనసాగుతునా ్నయి. మంగళవారం ఈ పనులను తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి. హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్యదైవం అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ త్వరలోప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని, నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రటిడిపి ముఖ్య నాయకులను ఆహ్వానించామని తెలిపారు. త ్వరలో ప్రారంభ తేదిని ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లాలోని తెలుగుదేశంపార్టీ అభిమానులు, సానుభూతిపరులు, నందమూరి, నారా వంశవీరాభిమానులు, వాడవాడలా ప్రచారం చేసి ఈ కార్యక్రమం



జయప్రదానికి సహకారం అందించి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పారీ ్ట పట్టణ, గౌరవ అధ్యక్షులుతమ్మిశెట్టి రాములు, గరిడేపల్లి మండలపార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్, హుజూర్‌నగర్ మండలపార్టీ అధ్యక్షులు కస్తాల కనకరత్నం, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి క్రాంతినికేతన్ చేయూత

నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన బొల్లేపల్లి వెంకమ ్మ, కూతురు దుర్గలు వారి భర్తలు చనిపోవడంతో కూతురు ఇద్దరు మనవరాలితో సొంత ఇల్లు లేక జీవనం సాగిస్తున్న పేదకుటుంబానికి మంగళవారం క్రాంతినికేతన్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర వస్తువులు, కిరాణసరుకులు, దుస్తు లు అందజేశారు. ఈ కార ్యక్రమంలో క్రాంతినికేతన్ సంస్థ అధ ్యక్షులు సుంకర క్రాంతికుమార్, అరిబండి కిరణ్‌కుమార్, రావులపల్లి రోశయ్య,కందిబండ హరిప్రసాద్,కొప్పు రామకృష్ణ, యారవ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో స్టడీ చైర్ల విరాళం

## రూ.40వేల విలువగల 54 చైర్లు విద్యార్థులకు పంపిణీ

నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యనభ్యసిస్తున్న నిరుపేద 10వతరగతి విద్యార్థులకు రూ.40వేల విలువగల 54 స్టడీ చైర్లను విద్యార్థులకు మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు రణపంగు నాగయ్య, లలిత భరత్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, జిల్లాపరిషత్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, వాసవి వనితాక్లబ్‌ల సభ్యులు గరిణె అరుణకుమారి, ఈగ భాగ్యలక్ష్మి, గెల్లి మహాలక్ష్మి, రాచకొండ శోభ, వాసవి, రాచకొండ శ్రీనివాసరావు, శేఖర్, మాశెట్టి సైదయ్య, పివిటి, ఊటుకూరు నటరాజ్, గజ్జల కోటేశ్వరరావు,



నీలా రామ్మూర్తి, కిషన్, గోపాలకృష్ణ, గరిణె ప్రసాద్, మధు, నాగేశ్వరరావు, అనంత సత్యనారాయణ, ఉపాధ్యాయులు నరసకుమారి, పద్మావతి, సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, మాధవి, కళా ్యణి, నర్సింహారావు, రవి, శ్రీనివాసరావు, స్రవంతి, భవాని, కల్పన, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను పరిశీలించిన ఆర్డీవో

నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత ్వం నూతనంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని నేరేడుచర్లలోని 9వ వార్డులో మంగళవారం హుజూర్‌నగర్ ఆర్ ్డవో జగదీశ్వర్‌రెడ్డిసందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లును ప్రజాపాలనలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ గురించి, ప్రజాపాలన నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభయహస ్తం దరఖాస్తుల స్వీకరణపై ఆర్ ్డవో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ చందమళ్ల జయబాబు, మున్సిపల్ కౌన్సిలర్ లలిత భరత్, నూకల సుగుణమ్మ, తాళ్లూరి సాయి, మేనేజర్ అశోక్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ టి.సైదులు, వీరారెడ్డి, ఆర్‌పి.ఉష, అంగన్వాడి టీచర్ జయమ్మ, పోలీస్ సిబ్బంది ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అష్టదళ పాదపద్మారాధన ఉత్సవం

మేళ్ళచెరువు జనవరి 2 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళా ్యణవెంక టేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా అష్టదళపాదపద్మారాధన, అష్టోత్తరశతనామాలతో కుంక ుమార్చ నలు,17వ భాగం తిరుప్పావైపాశురపఠనము,ప్రవచనములు, అభిషేకములు, సప్తహారతులు, దైవనామస ్మరణ, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోప ానకృష ్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ్ర పసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎంపిడివో ఇసాక్ హుస్సేన్

మేళ్ళచెరువు జనవరి 2 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ ప్రజాపాలన ఆరు గ్యారంటీల పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ, గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ వెంకటయ ్య, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, సర్పంచ్ తుమ్మల అన్నపూర్ణమ్మ, ఈవో కారపాటి వెంకటేశ్వర్లు, డిప్యూటి తహసిల్దార్ నాగేశ్వరరావు, ఏఈ రంగరాజు, ఆర్ఐ మంత్రిప్రగడ శశిధర్, ఏపివో శైలజ, ఈసి కృష్ణమోహన్, విద్యుత్ సబ్ ఇంజనీర్ నజీర్, సిహెచ్ఓ కృష్ణయ్య, వ్యవసాయాధికారి వీరనాగరాజు, అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో అయోధ్య అక్షింతలు పంపిణీ

నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణం, మండలంలో మంగళవారం అయోధ్య అక్షింతలు పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. మండలం,పట్టణంలో గ్రూప్‌లుగా ఏర్పడి ప్రతి ఇంటింటికి అక్షింతలు అయోధ్య రామాలయం చిత్రపటాలను పంపిణీ చేస్తునా ్నరు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, సపావత్ రాము,శివాలయం కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, వాసవి క్లబ్ జోన్‌చైర్మన్ వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, రాచకొండ చంద్రశేఖర్, గరిణె సతీష్, సింగిరికొండలచ్చయ్య, గెల్లి మహాలక్ష్మి, ఈగ భాగ్యలక్ష్మి, పొలిశెట్టి సంధ ్య, కందిబండ నర్మద, గరిణె రాధిక, సింగిరికొండ ఇందిర, పోతుగంటి పద్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అండగా ఉంటా : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్, జనవరి 2 (ప్రభాతవార్త)

నియోజవకర్గంలోని ప్రజలందరికీ ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా పట్టణ కేంద్రంలో మంగళవారం భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజాస్వామ్యం వెల్లి విరిసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడక ముందు చెప్పిన ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస దేనన్నారు. నియోజవకర్గంలో సాగునీటి కాలువలు పూర్తి, బ్రిడ్జీల నిర్మాణం, రోడ్ల విస్తరణ తదితర కార్యక్రమాలను ముమ్మురంగా చేపడతామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడు అందుబాటులూ ఉంటానన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లి ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, ఎంపిటిసిలు గోళి నరేందర్‌రెడ్డి, ఉంటం



భార్గవ్, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, పట్టణ అధ్యక్షులు పంజాల వెంటయ్య, బండారు ఆగమయ్యగౌడ్, ఇంద్రారెడ్డి, కృష్ణ, వీరు నాయక్, చందు నాయక్, తాళ్ల శ్రీనివాస్, జిట్టా అమరేందర్‌రెడ్డి, రాజేందర్, బద్దం వాసుదేవరెడ్డి, కొలను నిఖిల్‌రెడ్డి, సోమ శివ తదితరులున్నారు.

# ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణ పనులు నిలిపివేయాలి

ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూపనర్సింహ

చిట్యాల రూరల్, జనవరి 02,(ప్రభాతవార్త):

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో ఉన్న ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ ఐరన్ మరియు స్పాంజ్ పరిశ్రమలో ఉప యోగించిన మసిబారిన మట్టిని బొంగొనిచెర్వు పరిధిలోని వైకుంఠ దామం పక్కన గత కొంతకాలంగా నిల్వచేశారని పరిశ్రమ విస్తరణపై ఈనెల 19న నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ నేపధ్యంలో సమీప గ్రామాల్లోని పలు బావులలో ఈ మట్టిని ఎత్తి పోస్తున్నారని సిపిఎం నాయకురాలు, వెలిమి నేడు 1 ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ్మ, మంగళ వారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఈ పరిశ్రమ నుండి విడుదలయ్యే బూడిద, దుమ్ము, ధూళికణాలతో ఆరోగ్యం వెలిమినేడుతో పాటు సమీపగ్రామల ప్రజల ఆరోగ్యం క్షీణిస్తోందని పంట పొలాలు సైతం పాడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములలో బోర్లు వేస్తే నీటి రంగు నల్లగా వస్తుందని




తెలిపారు. ఇంత జరుగుతున్నా పాలకులు, అధికారులు పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. వెంటనే పరిశ్రమపై చర్యలు తీసుకొని ఆయా గ్రామాల ప్రజలను కాపాడాలని, పరిశ్రమ విస్తరణకు అనుమతులు నిలిపివేయాలని పేర్కొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

-రుద్రమదేవి నరేంద్రప్రసాద్

చింతపల్లి, (ప్రభాతవార్త) :

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలతో ప్రాధాన్యత ఇవ్వాలని కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం కుర్మేడు గ్రామంలో స్కూల్ గేమ్స్‌లో మంచి ప్రతిభ కనబరిచి భువనేశ్వర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని వచ్చిన ఎన్.జశ్వంత్ విద్యార్థిని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ అభినందనలు తెలియచేసి, ఘనంగా సత్కరించి మాట్లాడుతూ ఆటలు శారీరక ధారుడ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై ఆసక్తి



పెంచుకోవాలని అన్నారు. అదే విధంగా క్రీడలు స్నేహభావిన్న పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థు లకు పాఠశాల ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు మంచి ప్రణా ళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపసర్పంచ్ పెంటమళ్ల జంగయ్య, చిక్కొండ సాయిరామ్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లగూడెంలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, జనవరి 2 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో డా॥జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు ఉచిత వైద్యం అందించారు. దివీస్ సమకూర్చిన మందులు పంపిణీ చేయంతో పాటు వారి కోసం ఉచితంగా సమకూర్చిన స్కూల్ బ్యాగులు, సైండిల్స్‌ను ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్‌తో పాటు దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

మోత్కూర్ (ప్రభాతవార్త):

నూతన సంవత్సరం 2024ను పురస్కరించుకొని సోమవారం రాత్రి హైదరా బాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చింతల ఉపేందర్ రెడ్డి స్వయంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు నిర్వ హిస్తున్న ప్రజా పాలనకు అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన లభి స్తుందని సీఎంకు తెలిపారు.



# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జక్కలి అయిలయ్య యాదవ్

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 2 (ప్రభాతవార్త)



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజవకర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సం.ర శుభాకాంక్షలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తాము సహకరించినట్లు సిఎంకు తెలిపినట్లు అయిలయ్య తెలిపారు.

# ధర్నా విరమించిన పెట్రోల్, ఆయిల్ ట్యాంకర్ల ఓనర్లు

చండూరు,2జనవరి,(ప్రభాతవార్త):



కేంద్రం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టాన్ని నిరసిస్తూ తెలంగాణలో పెట్రోల్,ఆయిల్ ట్యాంకర్ల యజమానులు , డ్రైవర్లు చేపట్టిన ధర్నాను ఎట్టకేలకు విరమించారు. దీంతో ట్యాంకర్లు రోజులాగే నడిచేందుకు మార్గం సుగమం అయ్యింది.ధర్నాకు పిలుపునివ్వడంఓ పెట్రోల్ బంకులవద్ద నోస్టాక్ బోర్డులు కనిపించాయి.దీంతో బంకులవద్ద వాహనాలు నిలిచిపోయాయి.హిట్ అండ్ రన్ సంబందించి కలోనియల్ యుగం ఇండియన్ పీనల్‌కోడ్ ఇండియన్ జ్యుడిషియల్ కోడ్ ద్వారా మార్పులు చేశారు. కఠిన నిబంధనలు రూపొందించారు.వాహనదారులు వాహన చోదకులను ఢీ కొట్టి పారిపోవడం, అదేవిదంగా అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఉంటే కొత్త చట్టం ప్రకారం ఆ వ్యక్తికి రూ.2లక్షల జరిమానా విధించవచ్చు,అంతేకాకుండా 10సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

**కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా లారీ డ్రైవర్ల నిరసన:**

కొత్త నిబంధనలతో నిరసనకు దిగిన లారీ డ్రైవర్లు పలు చోట్ల ఆందోళనలు చేపడుతున్నారు. దీంతో ఈ ప్రభావం నేరుగా పెట్రోల్ పంపుల వద్ద కనిపించింది.

# కొనసాగుతున్న ఆరు గ్యారెంటీలా దరఖాస్తులు స్వీకరణ

చింతపల్లి (ప్రభాతవార్త):



చింతపల్లి మండలంలో ప్రజా పాలనా అభయ హస్తం ఆరు గ్యారెంటీల అర్హులైన లబ్ధి దారులకు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో గ్రామాల లో దరఖాస్తులు తీసుకునే కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో మంగళవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. చింపల్లి మండలంలో గడియగౌరారం, కిష్టరాయన్ పల్లి, గొల్లపల్లి, చాకలిశేరి పల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి. దరఖాస్తులను గ్రామాల వారిగా గడియ గౌరారంలో 730, కిష్టరాయన్ పల్లిలో 582, గొల్లపల్లిలో 310, చాకలిశేరు పల్లెలో 265 దరఖాస్తులు ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, రెవిన్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ హనుమంతు కె.జెండగే



**చౌటుప్పల్, జనవరి 2 ప్రభాతవార్త**

జుప్రజా పాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే ప్రజలకు సూచించారు. ప్రజా సాలన సభల్లో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కులను సది ్వనియోగం చేసుకోవాలన్నారు. కౌంటర్ల వారిగా దరఖాస్తుల స్వీకరిస్తున్న విధానాలు, రిజిస్ట్రేషన్లను ఆయన పరిశీలించారు. ప్రజా పాలనలో కార్యక్రమంలో నిర్దేశించిన గ్యారంటీ పథకాలతో పాటు ఇతర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను కూడా స్వీకరించాలని, అందుకు సంబంధించిన రశీదు ఇవ్వాలని సూచించారు. అభయ హస్తం, గ్యారంటీ పథకాలు మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మహాలక్ష్మీ పథకం కింద ప్రతి నెల రూ.2500ల ఆర్థిక సహాయం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద రైతులకు ప్రతి ఏటా ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని అరు ్హలైన కుటుంబానికి ఇంటి నిర్మాణ సహాయం, అమరవీరులు, ఉద్యమ కారులకు 250 చ.గలు కోసం, గృహ జ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకం కింద నెలకు రూ.4 వేలు, ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. కాగా తొలి సారిగా ప్రజా పాలన సభలకు వచ్చిన జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, తక్షణం ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్ రాజు కోరడంతో అందుకు సంబంధించిన అధికారులకు సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జగన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, గుర్రం పాండురంగం, గోశిక వినయ్, ఎండి.వసీం, పోలోజు శ్రీనివాసచారి, ఎరుకల సాయికుమార్, చాంద్‌పాషా, చింతల మహేందర్ తదితరులున్నారు.

## వైభవంగా తిరుప్పావడి సేవ

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 2 ప్రభాతవార్త**

స్థానిక శ్రీవేణుగోపాలసీతారామచంద్రస్వామివారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా స్వామివారికి మంగళవారం తిరుప్పావడి సేవ జరిగింది. ఉదయం అమ్మవారిని, స్వామివారిని తులసి మాలతో అలంకరించారు. శ్రీవిష్ణుసహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజా కార్యక్రమాలను అర్చకులు పూజలు నిర్వహించారు. తిరుపా ్వై సేవాకాలాన్ని మహిళ భక్తులు వీనుల విందుగా పాడారు. మంగళాశాసనం జరిపి నీరాజనం మంత్రపుష్పం చేశారు. సాయంత్రం ఉభయదేవేరులైన రుక్మిణి సత్యభా సమేతుడై శ్రీవేణుగోపాలస్వామి వారిని పల్లకీలో వేంచేసి దేవాలయ ప్రదక్షణ గావించారు. ఆవాలు, చింతపండు మొదలగు ద్రవ్యాలతోతయారు చేసిన పులిహోరతో వేణుగోపాలస్వామి ఆకృతిలో అలంకరించి, స్వామివారి వెండి వస్త్రాన్ని ఆభరణంగా ధరింపజేసి పూజలు చేశారు. తిరుపతిలో జరిగేఇటువంటి ఉత్సవాన్ని స్థానిక దేవాలయంలో జరగడం విశేషంగా భావించి భక్తులు తన్మయత్వంతో దర్శించారు. భాజా భజంత్రీలతో, జైశ్రీమన్నారాయణ నినాదాలతో దేవాలయం పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, శ్రీనివాస్, కోటా సూర్యప్రకాశరావు, గుండా రమేష్, నందయ్య, అశోక్, పొనుగుపాటి వెంకటేశ్వరరావు, మహిళలు, ఆలయ అర ్చకులు నరగిరినాధుని నర్సింహాచార్యులు, రాఘవాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## వరి, పత్తిపంటలతోపాటు కూరగాయలసాగుపై దృష్టిసారించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

వరి, పత్తి పంటలతో పాటు కూరగాయలు, పండ్ల తోటలపై రైతులు దృష్టి సారించాలని, సంప్రదాయ పంటల సాగుతోపాటు దీర్ఘకాలంలో రైతు కు స్థిరత్వం, లాభ దాయకత చేకూర్చి, వారి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో విలువ జోడించె విధంగా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఇంఛార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు.విభిన్న పంటలను ప్రోత్సహించాలని నాబార్డ్ , రైతు ఉత్పత్తి సంఘాలతో పంటల మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు వ్యవసాయ, ఉద్యాన, నాబార్డ్, అనుబంధ శాఖల అధికారులతో చర్చించి తగు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయనీ లాభసాటిగా ఉంటుందని రైతులకు ఉపాధితో పాటు లాభాలు గడించేలా వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని తెలిపారు.నూతన పద్ధతులను పాటిస్తూ ఖర్చులను తగ్గించి రైతుల రాబడి పెంచే పంటలను ముఖ్యంగా వరి, పత్తి., బత్తాయి, మిర్చి, టమాట, బెండ, బేనీడ, ఆకుకూరలు, స్వీట్ ఆరెంజ్, డ్రాగన్ ఫ్రూట్స్, ఆయిల్ ఫామ్, మొదలగు పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వ్యవసాయంతో పాటు ఇతర పంటల సాగుకు అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. అదేవిధంగా మార్కెట్‌కు తగ్గట్టుగా పంటలను విస్తరించాలని ఆయన తెలిపారు. ఏ ప్రాంతంలో ఏ పంట వేస్తే మంచి పంట వస్తుందో ఆ ప్రాంతంలో ఆయా పంటలు వేసే లా అధికారులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఫర్టిలైజర్స్ తగ్గించి కంపోస్ట్ ఎరువులను వాడేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సెరికల్చర్, ఫిషరీస్, మొదలగు శాఖల చేస్తున్న పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అధికారులు జిల్లాలో సాగుతున్న పంటలు వివరాలను కలెక్టర్‌కు వివరించారు. తొలుత ఇంఛార్జి కలెక్టర్ ఎస్.ఎల్.బి.సి.బత్తాయి మార్కెట్ సందర్శించారు.బత్తాయి సాగు రైతులతో చర్చించి రైతులకు ప్రోత్సాహం కల్పించేలా జిల్లా నుండి ఆంధ్ర, మద్రాస్‌కు రవాణా సౌకర్యం ఉన్నందున బత్తాయి మార్కెట్ ఉన్న స్థలం లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ బత్తాయి సాగు సంబందించి నెల కొల్పు దిశగా వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జె. డి. శ్రవణ్ కుమార్, హార్టికల్చర్ జె.డి. సంగీతలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, మత్స్య శాఖ అధికారి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జనవరి 2 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సి ంహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి
### ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ. 2జనవరి, ప్రభాతవార్త:**

రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడేతూ గ్రామ స్థాయిలో ప్రతి కుటుంబానికి రేషన్ సరుకులు అందజేస్తూ డీలర్లు ఎంతో ప్రజా సేవ చేస్తున్నారని , వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు డీలర్ల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం డీలర్లు, సంఘం నాయకులు బాలునాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షుడు కొర్ర శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, ఎంపిపి నల్లగాసు జానుయాదవ్, సిరాజ్‌ఖాన్, రేషన్ డీలర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల వెంకటేశ్వర్లు, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొర్ర శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి తన్నీరు నాగేశ్వర్, వివిద మండలాల అధ్యక్షులు గన్నెబోయిన మల్లేష్ యాదవ్, బద్దెల శ్రీనివాస్ యాదవ్, లోకసాని నరేందర్, అమృతరెడ్డి.పంబలి వెంకటయ్య, శ్రీనివాస్ నాయక్, జిల్లా నాయకులు మంచుకొండ విజయ్ కుమార్, పొట్టపాక జ్యోతి, మురళి కృష్ణ, చిలువేరు శ్రీనివాసులు, నియోజకవర్గంలోని వివిద గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
### ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి ప్రభాతవార్త:**

అండర్ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలం మాల్ వీటి నగర్ హైవేకు ఇరువైపులా నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను స్థానిక వ్యాపారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన డ్రైనేజీ పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అండర్ డ్రైనేజ్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా హెచ్ యండబ్ల్యూ ఎస్ఎస్‌బి రిజార్వాయర్ కాంట్రాక్టు ఉద్యోగులు పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, యండబ్ల్యూ ఎస్ఎస్‌బి కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

